ప్రజాశక్తి

శనివారం 6 ఏప్రిల్ 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం

బాధ్యతల స్వీకరణలో కృష్ణాజిల్లా నూతన కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడమే తన ప్రథమ కర్తవ్యమని కష్ణాజిల్లా నూతన కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్లో శుక్రవారం ఆయన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కష్ణాజిల్లాపై తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. తాను ఐఎఎస్ అయ్యాక మొదటిగా అడుగుపెట్టిన జిల్లా ఇదేనని, ఈ జిల్లాలోనే శిక్షణ కూడా పొందానని అన్నారు. కష్ణా జిల్లాతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. అందువల్ల సొంతింటికి వచ్చిన అనుభూతి కలుగుతోందన్నారు. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పండుగ వంటివని, రాజ్యాంగబద్ధంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అధికారులతో సమన్వయం చేసుకుని పని చేస్తానని తెలిపారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్వో కె.చంద్రశేఖర రావు, ఏఎస్‌పి జి.వెంకటేశ్వరరావు, ముడ విసి పి వెంకటరమణ, ఆర్డీవోలు ఎం.వాణి, డి రాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు నూతన కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కృష్ణాజిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న డి.కె.బాలాజీ

నమూనా ఆవిష్కరణలో కలెక్టర్ డిల్లీరావు తదితరులు

'స్వీప్' ద్వారా ఓటర్లలో చైతన్యానికి కృషి

కలెక్టర్ డిల్లీరావు

వార్త 6లో

కూటమిలో కుమ్ములాట

- బుద్ధప్రసాద్‌కు అవనిగడ్డ సీటుపై జనసేన నేతల అసంతృప్తి
- గన్నవరంలో వలస నేతల పట్ల టిడిపి శ్రేణులు గుర్రు
- మైలవరంలో ముఖం చాటేస్తున్న దేవినేని ఉమా

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

పదవుల కోసం పార్టీలు పిరాయించడం రివాజుగా మారిపోయింది. ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి పిరాయించిన నేతలకు తలనొప్పులు తప్పడంలేదు. టిడిపి, జనసేన సీట్లు దక్కించుకున్న నేతలకు క్షేత్రస్థాయిలో ఇది మరింత ఎక్కువగా ఉంది. కృష్ణాజిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులకు వ్యతిరేకంగా టిడిపి, జనసేనల్లో అంతర్గత కుమ్ములాటలు రాజుకుంటున్నాయి. ఎన్నికల వేళ ఈ అంతర్గత కుమ్ములాటలు నష్టం చేస్తాయని ఆయా పార్టీల కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.



టిడిపి అవనిగడ్డ అసెంబ్లీ నియోకవర్గ ఇన్చార్జిగా ఉన్న మండలి బుద్ధప్రసాద్ ఇటీవల పవన్ కళ్యాణ్ సమక్షాన జనసేన పార్టీలో చేరారు. ఆ తర్వాత అవనిగడ్డ అసెంబ్లీ జనసేన అభ్యర్థిగా మండలి బుద్ధప్రసాద్‌ను ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఆయనకు టికెట్ కేటాయించడాన్ని నియోజకవర్గంలోని కొందరు జనసేన నాయకులు, కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నారు. ఈసీటు ఆశించిన జనసేన నాయకులు విక్కృతి శ్రీనివాసరావు, మాదివాడ వెంకటకృష్ణ (క్రిస్టియన్), మత్తి వెంకటేశ్వరరావు, బచ్చు వెంకటనాద్, చిలకలపూడి పాపారావు తదితరులు పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. అంతేగాక జనసేన కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు తన పదవికి రాజీనామా చేశారు. ఆరు మండలాల్లో పార్టీ కార్యకర్తలు రెండుగా విడిపోయారు. పార్టీ మారనని నీతులు చెప్పిన బుద్ధప్రసాద్ సీటు కోసం కండవా ఎలా మార్చారని అసంతృప్త నేతలు ప్రశ్నిస్తున్నారు. అలాగే గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన యార్లగడ్డ వెంకట్రావు ఈ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు. వైసిపిలో యార్లగడ్డకు అనుచరులుగా ఉన్న గ్రామ, మండల స్థాయి నాయకులు కూడా పెద్ద సంఖ్యలో ఆయనతోపాటు టిడిపిలో చేరారు. టిడిపి కార్యక్రమాల్లోనూ, అభ్యర్థి యార్లగడ్డ ప్రచారంలోనూ వీరే ముందుంటున్నారని ఆ నియోజకవర్గంలోని కొందరు టిడిపి, జనసేన నాయకులు కినుక వహిస్తున్నట్లు తెలిసింది. ఈ పరిస్థితులను చక్కబెట్టడానికి 60 మందికిపైగా విదేశాల్లో ఉన్న తన బంధువులను యార్లగడ్డ గన్నవరానికి రప్పించినట్లు తెలిసింది. గ్రామాల్లో కార్యకర్తలను సమన్వయపరచడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇదే నియోజకవర్గంలో వైసిపి, టిడిపి అభ్యర్థులు డబ్బులను మంచినీళ్ల ప్రాయంలా ఖర్చు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.



మైలవరంలో ముఖం చాటేస్తున్న ఉమా!

గత ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా రంగంలోకి దిగి విజయం సాధించిన వసంత కృష్ణప్రసాద్‌కు టిడిపి అధిష్టానం మైలవరం అసెంబ్లీ సీటును కేటాయించింది. దీనిని స్థానిక టిడిపి నాయకులు కొందరు జీర్ణించుకోలేకపోయారు. కృష్ణప్రసాద్ వారిని సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే కృష్ణప్రసాద్ ఎన్నికల ప్రచారంలో గొల్లపూడికి చెందిన టిడిపి సీనియర్ నేత, టికెట్ ఆశావహుల్లో ఒకరైన బొమ్మసాని సుబ్బారావు కూడా భాగస్వాములవుతున్నారు. అయితే ఈ నియోజకవర్గంలో కీలక నేతగా ఉన్న మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాత్రం కృష్ణప్రసాద్‌కు ముఖం చాటేస్తున్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో ఎక్కడా ఉమా పాల్గొనకపోవడం చర్చనీయాంశంగా మారింది.

బాబూజీ జీవితం ఆదర్శం

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.హర్షవర్ధన్

ప్రజాశక్తి - విజయవాడ : దేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం ఆదర్శనీయమని, ఆయన జీవితాన్ని ప్రేరణగా తీసుకొని బాగా చదువుకొని ప్రతిభతో ఉన్నతంగా ఎదగాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.హర్షవర్ధన్ అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా శుక్రవారం విజయవాడ లెనిన్ సెంటర్ సమీపంలోని డా. బీఆర్ అంబేద్కర్-బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కె.హర్షవర్ధన్‌తోపాటు ఆ శాఖ డైరెక్టర్ విజయ కష్ణన్, ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ సెక్రటరీ డా.మహేష్ కుమార్ రావిరాల, ఏపీఎస్‌సీసీఎఫ్‌సీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.చినరాముడు, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులు బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు అలంకరించి ఘన నివాళులర్పించారు. మహోన్నత జాతీయ నాయకులు బాబూ జగ్జీవన్‌రామ్ దేశానికి అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ (మిగతా 6లో)

కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.హర్షవర్ధన్

సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమం

బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో సిపిఎం నేత బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : సామాజిక న్యాయం, రాజ్యాంగం, లౌకికతత్వం, ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాటం సాగించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రంలోని బిజెపి చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం విజయవాడ శిఖామణి సెంటర్‌లో ఆయన విగ్రహానికి బాబురావుతోపాటు కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, జిల్లా, నగర నాయకులు జి.నటరాజ్, జి.క్రాంతి, కె.గురుమూర్తి, శేఖర్, బెనర్జీ తదితరులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. (మిగతా 6లో)

బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు బాబూరావు, మాల్యాద్రి, నటరాజు, క్రాంతి తదితరులు

9న 'రాజ్యాంగ శ్రవణం'

వార్త 6లో

రంజాన్ దీక్షల వేళలు

ఇఫ్తార్ : శనివారం సాయంత్రం 6.36
సహర్ : ఆదివారం ఉదయం 4.43

విజయం కోసం సైనికుల్లా పని చేయాలి

మాట్లాడుతున్న వసంత కృష్ణ ప్రసాద్

ప్రజాశక్తి - మైలవరం : తెలుగు యువత మీదే టిడిపి భవిష్యత్తు ఉందని యువత సైనికులు పనిచేసి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పనిచేయాలని మైలవరం నియోజకవర్గ ఉమ్మడి టిడిపి అభ్యర్థి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. స్థానిక సిఎంఆర్ కళ్యాణ మండపంలో శుక్రవారం తెలుగు యువత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివద్ధిలో పూర్తిగా వెనుకబడిందని, అభివద్ధి సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగాల్సిన పరిపాలన అభివద్ధి ఆలోచన సీఎంకు లేదన్నారు. దీనివల్ల ఉపాధి అవకాశాలు లేక యువత భవిష్యత్తు నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆర్థికసాయం

ప్రజాశక్తి - విస్సన్నపేట : స్థానిక బిసి కాలనీకి చెందిన చొప్పరపు సత్యవతి (49)అనారోగ్యంతో మతి చెందడంతో వైసిపి నాయకులు రూ.10 వేలు ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. రెండు టిక్కీల బియ్యం, అందజేశారు. ఈ కార్యక్రమంలో విసన్నపేట పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నెక్కళపు వెంకట కుటుంబరావు, సీనియర్ నాయకులు ఎంపీటీసీ సభ్యులు ఓలేటి దుర్గారావు, ఉప సర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి,వార్డు సభ్యులు పిల్లి రాజేష్, తదితరులు పాల్గొన్నారు. ఇటీవలే మరణించిన కొండపర్వ మాజీ సర్పంచ్ పైడిపాల వెంకటేశ్వరావు (చిట్టియ్య) కుటుంబానికి దళితనాయకుడు తానంకి రాంబాబురూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు, గ్రామపెద్దలు ఉన్నారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం పుట్రేల గ్రామం దళితవాడలో ఇంటి ఇంటికి సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ప్రచారం ప్రారంభించిన ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ నల్లగట్ల సుధారాణి ఈ కార్యక్రమంలో తిరువూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, జడ్పీటీసీ సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, గ్రామం సర్పంచ్ కారుమంచి స్వాతి, ఉప సర్పంచ్ మద్దిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి పార్టీ సీనియర్ నాయకులు మద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, బూత్ కన్వీనర్ కొలికపోగు మెరిష్, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కొనకంచి లావణ్య మాట్లాడుతూ విద్యార్థుల ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రస్తుత పరిస్థితులలో తల్లిదండ్రుల కృషి కూడా అవసరమన్నారు. ఈ సందర్భంగా ఐదో తరగతి నుండి ఆరో తరగతికి వెళ్లే విద్యార్థులకు మెడల్స్, పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విజిఎం మురళీకృష్ణ, ఆర్.వినోద్‌కుమార్, భీమ్ వి.కృష్ణ, ప్రైమరీ ఇన్చార్జి ఝాన్సీ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి లిల్లీ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాంకో సిమెంట్ ఉగాది పురస్కారాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని ధర్మవరపాడు తండా గ్రామ సమీపంలో గల రామ్ కో సిమెంట్స్ వారు శ్రీ క్రోధనామ ఉగాది పురస్కారాలను చుట్టుపక్క గ్రామాలైన ధర్మవరపాడు తండా, జయంతిపురం రావిరాల, కె.అగ్రహారం, బుదవాడ గ్రామాలకు చెందిన పెద్దలను శుక్రవారం నూతన వస్త్రాలు, ఫ్రూట్స్, స్వీట్స్ ఇచ్చి ప్రతి ఒక్కరిని సత్కరించారు. ఉగాది పురస్కారాల్లో భాగంగా వచ్చిన 220 మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రెసిడెంట్ ఆశిష్ కుమార్ శ్రీవత్సవ, జి.ఎం.ఎకౌంటెంట్, అడ్మిన్ ఫరక్ మహమ్మద్, సీనియర్ డి.జి.ఎం - హెచ్.ఆర్ ఏం రామకష్ణ సాయి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలగిరి ఆలయం ఇఒగా సాంబశివరావు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానానికి నూతన కార్యనిర్వాహణాధికారిగా నూతక్కి సాంబశివరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయనకు ఆలయ చైర్మన్ కొమరగిరి భరద్వాజ్, సిబ్బంది అర్చకులు శుభాకాంక్షలు తెలిపారు.

పలుచోట్ల బాబుజగ్జీవన్‌రామ్ జయంతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఫైన్ ఆర్ట్స్, సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో సెయింట్ థామస్ స్కూల్‌లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ రాజు డేవిడ్ దొంతులూరి మాట్లాడారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మాజీ ఎంఎల్‌సి బుద్దా వెంకన్న, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా ఆధ్వర్యంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎస్. సి సెల్ నాయకుల తో కలిసి పశ్చిమ నియోజకవర్గం బుద్ధా వెంకన్న కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు. హెచ్.బి కాలనీలో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. **కంచికచర్ల :** కంచికచర్ల శాఖా గ్రంథాలయంలో శుక్రవారం బాబూ జగ్జీవన్ రాం 116వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ 2 గ్రంథాలయాధికారి అల్లూరు రామచంద్రుడు బాబు జగ్జీవన్ రాం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో క్రాఫ్ట్ మాస్టర్ ఎమ్.కనకారావు ,బి.డి.సి నిర్వాహకలు పాల్గొన్నారు. **మైలవరం :** బాబు జగ్జీవన్ రావ్ జయంతిని శుక్రవారం మైలవరంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వైసిపి కార్యాలయం, వెల్వడంలోని బాబు జగ్జీవన్‌రావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మైలవరం నియోజకవర్గ అభ్యర్థి సన్నాల తిరుపతిరావు, పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్‌రావు, మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు నందిగామలో వైసిపి, టిడిపిలు వేర్వేరుగా నిర్వహించి దేశానికి బాబూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలను స్మరించారు. **రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండలంలో స్వాతంత్ర్య భారతదేశ మొదటి ఉపప్రధాని డాక్టర్ బాబూజగజ్జీవన్ రాం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రెడ్డిగూడెం సెంటర్‌లో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో, ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ ఆఫ్ ఫ్రీ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సెంటర్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో విజయ్‌కుమార్ చాట్ల, పాల్ ఇమ్మానుయేలు, చిట్టూరి ప్రవీణ్, మల్లాది ప్రసాదరావు, చాట్ల వెంకటరత్నం ఆటో కార్మికులు పాల్గొన్నారు. **విసన్నపేట :** విస్సన్నపేటలో బిజెపి, జనసేన, టిడిపి ఆధ్వర్యంలో నూజివీడు రోడ్‌లోని టిడిపి కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ 116వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నాయకులు బావా శీను, నాదెళ్ల నాగమణి, విజయవాడ వెస్ట్ ఎలక్షన్ కోఆర్డినేటర్ పులపాక బాబు, విస్సన్నపేట ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు లాం కొండలరావు, జనసేన మండల అధ్యక్షులు షేక్ యాసిన్, పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** భారతదేశ మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగజీవన్ రావ్ 116వ జయంతిని కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ కూడలిలో గల బాబూ జగజీవన్ రామ్ విగ్రహానికి కెవిపిఎస్ జిల్లా నాయకులు జుజ్జువరపు వెంకటరావు, దాసరి నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. జగ్గయ్యపేట ప్రథమ శ్రేణి న్యాయస్థానంలో జగజీవన్‌రావు జయంతిని జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాగ సుందరరావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జగ్గయ్యపేట న్యాయస్థానం జడ్జిస్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి శ్రావణి, జూనియర్ సివిల్ జడ్జ్ శోభారాణి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ కార్యదర్శి డి.సంతోష్, న్యాయవాదులు పాల్గొన్నారు. చిల్లకల్లు గ్రామంలో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట కాలనీలో నిర్వహించారు. జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి డొక్కా వెంకటరత్నం, కోటా కృష్ణ పూలమాలవేసి నివాళు లర్పించారు. కెవిపిఎస్ జిల్లా నాయకులు వెంకటరావు మాట్లాడారు. చిలకలూరులో గ్రామంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో ప్రాజెక్టు ఏసిడిపిఓ నాగమణి, షేర్ మహమ్మద్ పేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. **విజయవాడ :** ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో జగజ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు. గ్రేడ్ 2 గ్రంథాలయాధికారి జి.ఉమారాణి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. **విజయవాడ :** చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం సత్య నారాయణపురంలో జయంతి వేడుకలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొనడమైనది. **పెనుగంచిప్రోలు :** స్థానిక మండల టిడిపి జగ్జీవన్ రావు జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు జిల్లా మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ అజాద్ జిల్లా బీసీ సెల్ నాయకులు కందిమల్ల హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు. **వత్సవాయి :** పోలంపల్లిలో బాబు జగ్జీవన్‌రావుకు జయంతి జరుగుతున్న దారెల్లి నాగేశ్వరావు వత్సవాయి మండలం పెద్ద మోదుగు పల్లి, పోలంపల్లి, మక్కపేట చిట్యాల, తదితర గ్రామాల్లో మాజీ ఉప ప్రధాని, దళిత నేత, బాబు జగజీవన్ రామ్ జయంతి నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కళ్యాణం చలంబాబు, వైస్ ప్రెసిడెంట్ పల్లెపాటి రాంబాబు వైసిపి నాయకులు పాల్గొన్నారు. **తిరువూరు :** కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించారు. తిరువూరు మండల, తిరువూరు పట్టణ అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు, ఆంజనేయులు జీవన్‌బాబు తదితరులు పాల్గొన్నారు. టిడిపి, వైసిపి అభ్యర్థులు కొలికపూడి శ్రీనివాసరావు, నల్లగట్ల స్వామిదాస్ మధిర రోడ్డులోని జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐసిడిఎస్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలు జగజ్జీవన్ జయంతి వేడుకలు నిర్వహించారు. **గంపలగూడెం :** తిరువూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి నల్లగట్ల స్వామి దాసు ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. స్థానిక విగ్రహాల సెంటర్లో అంబేద్కర్ జగజ్జీవన్ రామ్ ల కాంస్య విగ్రహాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. **ఇబ్రహీంపట్నం:** డాక్టర్ ఎన్‌టిటిపిఎస్‌లో చీఫ్ ఇంజనీర్ నాగరాజు నివాళు లర్పించారు. మైలవరం టిడిసి అభ్యర్థి ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎపిఎస్ఇబిఎస్‌సి అండ్ ఎస్‌టి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్, డా.ఎన్‌టిటిపిఎస్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చీఫ్ ఇంజనీర్ (ఓఅండ్ఎం) టి.నాగరాజు పాల్గొన్నారు. కొండపల్లి మునిసిపాలిటీ కాంగ్రెసు పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.కొండపల్లిలో ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందు.

గంపలగూడెంలో...

మైలవరంలో...

రెడ్డిగూడెంలో...

హెచ్.బికాలనీలో (భవానీపురం)

నందిగామలో సౌమ్య ప్రచారం

ప్రజాశక్తి - నందిగామ : రాష్ట్రంలో అరాచక వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపడానికి బటన్ నొక్కేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని నందిగామ మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య విమర్శించారు. నందిగామలో టిడిపి ఆధ్వర్యంలో మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య అట్లు పోస్తూ ఎన్నికల ప్రచారం చేశారు. నియోజకవర్గ ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించారని, నియోజకవర్గ ప్రజలందరి సహకారంతో ఎన్నో సంక్షేమ, అభివద్ధి పనులు చేసుకున్నామని తెలిపారు. మరోసారి తనకు విజయాన్ని అందించాలని ఓటర్లను, మహిళలను, యువతీ యువకులను కోరారు. వైసిపి పాలనలో 30 ఏళ్లు వెనక్కి వెళ్లిన రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే ఎన్డీయే కూటమిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పింఛన్ల పంపిణీపై వైసిపి నాయకుల దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని తంగిరాల సౌమ్య కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వడ్డెల్లి సాంబశివరావు, మాజీ సర్పంచ్ శాకమూరు స్వర్ణ లత, మనబోతుల శ్రీరామ తదితరులు పాల్గొన్నారు.

దోసెలు వేస్తున్న సౌమ్య

దేవాలయ భూముల వేలం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గండ్రాయి గ్రామంలో గల శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానానికి చెందిన మల్కాపురం గ్రామంలో గల ఆర్.ఎస్. నెం.183లోని య.12.86 సెంట్లు భూమి, భుచవరం గ్రామంలో గల ఆర్.యస్.నెం.97/2 లోని య.15.94 సెంట్లు భూమికి 2024 -2025 వ ఒక సంవత్సరం కాలపరిమితికి భూమిలో కౌలుకు పంటలు పండించుకునే నిమిత్తం ఏప్రిల్ 11న ఉదయం.9.30.గంటలకు గండ్రాయి గ్రామంలో ఉన్న శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానం ఆవరణలో దేవదాయశాఖ అధికారులు పర్యవేక్షణలో సీల్డు టెండర్-కమ్ బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు, సీల్డు టెండర్ కవరును ఏప్రియల్ 11 తేదీ ఉదయం 9.15 లోగా దేవస్థానంలో అందజేయాలని ఆసక్తి గల వారు రూ. 10 వేలు ధరావత్తు చెల్లించి ఆధార్ నకలు సమర్పించి హిందూ మతము వారు మాత్రమే టెండర్ కమ్-కౌలు బహిరంగ వేలంపాటలో పాల్గొనలని పాట షరతులు పాట కాలంలో తెలియజేయనున్నట్లు షేర్ మహమ్మద్ పేట గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి తెలిపారు.

పెనుగొలనులో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - గంపలగూడెం: మండలంలోని పెనుగొలను గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఇంటింటా తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ గ్రామ టిడిపి నాయకులు నాగళ్ళ మురళి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహిస్తూ, టిడిపిలోకి వస్తే, చేయనున్న ప్రజాకర్షణ పథకాల విషయమై ఓటర్లకు వివరించారు.

ప్రచారం చేస్తున్న మురళి

మహనీయుడు బాబుజగ్జీవన్‌రామ్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): బాబు జగజ్జీవన్‌రామ్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడని ఇన్‌ఛార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ కొనియాడారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాబుజగజ్జీవన్‌రామ్ 116వ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని బాబుజగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా, కార్మిక శాఖ మంత్రిగా దేశానికి ఎనలేని సేవలు చేశారని అన్నారు. ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి అత్యధిక కృషి చేశారన్నారు. కనీస వేతనాలు చట్టం, ప్రావిడెంట్ ఫండ్ చట్టాలు అమలు చేశారని, వీటివల్ల నేటికీ ఉద్యోగులు లబ్ధి పొందుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ కె.చంద్రశేఖరరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు తదితరులు పాల్గొన్నారు. మచిలీపట్నం నగర కార్పొరేషన్ 19వ డివిజన్లో ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. **ఉయ్యూరు:** ఉయ్యూరు టిడిపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐదో వార్డు కౌన్సిలర్ పరిమి సలోమి సంతోష్, పట్టణ అధ్యక్షులు జంపాన గురునాధం, మాజీ చైర్మన్ అబ్దుల్ ఖుద్దూస్, పదో వార్డ్ కౌన్సిలర్ పలియాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఉయ్యురు వైసిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు షేక్ అబూ కలాం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జగ్జీవన్‌రావ్ చిత్రపటానికి యువ నాయకుడు జోగి రోహిత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, జంపాన కొండలరావు ,గెత్తం విజయకుమార్, పినమాల నాగ కుమార్ పాల్గొన్నారు. **గన్నవరం:** గన్నవరం పట్టణంలో బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి దళిత సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిడమర్తి నాగేశ్వరరావు, సదాలక్ష్మి, రాచేటి మురళి, జీవరత్నం పాల్గొన్నారు. భారత తొలి దళిత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి:** చల్లపల్లి మండలం రామానగరం దళితవాడ వద్ద గల మాజీ రాష్ట్ర ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి చల్లపల్లి సిఐ సిహెచ్ నాగ ప్రసాద్, లక్ష్మీపురం సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల పరిధిలోని మంగళాపురంలో బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి అవనిగడ్డ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, దళిత నాయకుడు జుజ్జవరపు భాగ్యరావు తదితరులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ సభ్యులు నూకల వేంకటేశ్వరావు, ఉప సర్పంచ్ కొల్లూరి సతీష్, టిడిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, నియోజకవర్గ అధ్యక్షులు దిరిశం వెంకట్రావు పాల్గొన్నారు. **మోపిదేవి:** పెదప్రోలు గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్‌బాబు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేతలు మద్దాల వెంకటేశ్వరరావు, కొల్లూరి అప్పారావు, కుంపటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** మండల కేంద్రమైన గుడ్లవల్లేరు అంబేద్కర్ నగర్‌లోని జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి మండల టిడిపి అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వి.నాగేశ్వరరావు, చౌదరి, చందుర్తి పండు మాదిగ, కాటూరి మెర్సి మాదిగ తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ:** గుడ్‌మెన్ పేటలోని జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎంఆర్‌పిఎస్ నాయకులు కంచర్ల సుధాకర్, దళిత నాయకులు పొంగులేటి జయరాజు, అత్తాటి సాల్మన్, గంధం సైమన్‌బాబు, వేల్పుల నాగబాబు, తాళ్ళూరి ప్రశాంత్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక 28 వార్డులో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్ష, కార్యదర్శులు రేమల్లి నీలాకాంత్(పసి), మామిళ్ళ ఎలీషా పాల్గొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో బాబూ జగజ్జవనరామ్‌కు టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పట్టణ, రూరల్ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ పాల్గొన్నారు. భారత మాజీ ఉప ప్రధాని బాబుజగ్జీవన్‌రామ్ జయంతి, ఎస్‌టియు మార్గదర్శి, మాజీ ఎంఎల్‌సి వీణా విజయ రామరాజు 24వ వర్ధంతి ఎస్‌టియు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి.చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టి.ఎన్.రాజశేఖర్, ఏ.ఎస్.వి.ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.వి.ఎన్.డి.ప్రసాద్, పూజేశ్వరరావు, కే.వి.సత్యనారాయణ పాల్గొన్నారు. **మచిలీపట్నం రూరల్:** వైసిపి కార్యాలయంలో బాబూజగ్జీవన్‌రామ్‌కు మచిలీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) నివాళులర్పించారు. అనంతరం 19వ డివిజన్ మలకాపట్నంలోని గుప్తా సెంటర్, 22వ డివిజన్ అమృత నగర్ (ఓగీసు పేట)లలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ ఛైర్మెన్ మారుమూడి విక్టర్ ప్రసాద్, షేక్ సలార్ దాదా, చిటికెన నాగేశ్వరరావు, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ జక్కుల ఆనందబాబు, బేతపూడి రవి, బూరుగ రామారావు, గూడవల్లి నాగరాజు, బందెల థామస్ నోబుల్, బండారు రాంబాబు పాల్గొన్నారు. బాబుజగ్జీవన్‌రామ్‌కు జనసేన నాయకులు బండి రామకృష్ణ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గడ్డం రాజు, ఉడుముల బుజ్జి పాల్గొన్నారు. **పెదపారుపూడి:** యలమర్రు గ్రామంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి మచిలీపట్నం ఎంపి అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, వర్ల కుమార్ రాజా, తాడిశెట్టి నరేష్ నివాళులర్పించారు. వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కైలే నివాళులర్పించారు. జువ్వనపూడిలో పామర్రు మాజీ శాసనసభ్యులు డివై దాస్ నివాళులర్పించారు. **గూడూరు:** గూడూరులోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎంపి అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ నివాళులర్పించారు. **మొవ్వ:** చినముత్తేవిలో బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహానికి డివై దాస్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిట్టు శ్రీనివాసరావు, హైదర్, మొవ్వ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** వైసిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ నలకుర్తి పథ్వీరాజు, వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నలకుర్తి రమేష్ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మద్ది చిన్న, పాత ఎడ్లలంక మాజీ సర్పంచ్ సైకం బాబురావు పాల్గొన్నారు. టిడిపి, బిజెపి, జనసేన ఆధ్వర్యంలో 8వ వార్డులోని జగజీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాలకు టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, మండలి వెంకట్‌రామ్, యాసం చిట్టిబాబు నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి అందే శ్రీరామ్‌మూర్తి జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు నాగాయలంకలోని పార్క్ సెంటర్లో ఉన్న జగజీవన్ రావ్ విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు పూలదండలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. **పమిడిముక్కల :** పమిడిముక్కలలో బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహానికి డివైదాస్, కైలే అనిల్‌కుమార్ నివాళులర్పించారు.

కలెక్టరేట్లో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న జెసి

అవనిగడ్డలో...

చల్లపల్లిలో...

పెదపారుపూడిలో...

గుడివాడలో...

మచిలీపట్నంలో...

గన్నవరంలో...

మోపిదేవిలో...

మొవ్వలో...

ఉయ్యూరులో...

ఎన్నికలు స్వేచ్ఛగా జరిగేలా చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా): జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రిటర్నింగ్ అధికారులకు సూచించారు.శుక్రవారం రాత్రి కలెక్టర్ ఛాంబర్‌లో ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో కలెక్టర్ సమావేశమై జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లు గురించి సమీక్షించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ జిల్లాలో 1763 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, గత ఎన్నికల అనుభవాలు దష్టిలో ఉంచుకుని వీటిలో 390 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించినట్లు, ఈ కేంద్రాల్లో వెబ్ క్యాస్ట్ వీడియో సౌకర్యం కల్పిస్తున్నట్లు కలెక్టర్కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పోలింగ్ సిబ్బందికి సమగ్ర శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు.

వంశీ 'గడపగడపకు' ప్రచారం

ప్రజాశక్తి-గన్నవరం: నియోజకవర్గ పరిధిలోని విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు వైసిపి అభ్యర్థి వల్లభనేని వంశీ మోహన్ శుక్రవారం గడపగడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మహిళలు స్వాగతం పలికారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలంటే మళ్లీ జగన్‌కు ఓటు వేయాలని కోరారు.

సుధాకర్‌కు సిపిఎంతో ఎటువంటి సంబంధమూ లేదు

ప్రజాశక్తి-మోపిదేవి : మండల పరిధిలోని పెదకళ్లేపల్లికి చెందిన తలుపుల సుధాకర్‌కు సిపిఎంతో ఎటువంటి సంబంధమూ లేదని, సభ్యత్వం కూడా రద్దయిందని సిపిఎం నాయకులు తెలిపారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో శుక్రవారం పార్టీ మోపిదేవి, చల్లపల్లి మండల కార్యదర్శులు బండి ఆదిశేషు, యద్దనపూడి మధు, చల్లపల్లి మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా మాట్లాడుతూ సిపిఎంలో సభ్యత్వం రెన్యువల్ చేసుకోకపోతే అదే రద్దవుతుందన్నారు. ఇది పార్టీ నిబంధన అని తెలిపారు. సభ్యత్వం కోసం ఎవ్వరినీ పార్టీ ఒత్తిడి చేయదన్నారు. వైసిపి చౌకబారు ప్రచారాన్ని మానుకోవాలన్నారు.

చెరువులను పూర్తిస్థాయిలో నింపుకోవాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ప్రకాశం బ్యారేజీ నుండి విడుదలవుతున్న నీటితో మంచినీటి పథకాలు, చెరువులను పూర్తిస్థాయిలో నింపుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం రాత్రి నూతన జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టాక నగరంలోని వారి చాంబర్లో జిల్లా సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్వో కె చంద్రశేఖర రావు లతో కలిసి సంబంధిత అధికారులతో మంచినీటి సరఫరా పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పులిచింతల ప్రాజెక్టు నుండి ప్రకాశం బ్యారేజ్ కి శుక్రవారం రాత్రి నీరు చేరుతుందని, ఆరో తేదీ నుండి చెరువులకు నీటిని విడుదల చేస్తామని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఇ వెంకటరమణ, జల వనరుల శాఖ ఎస్ ఇ ప్రసాద్ కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వేసవిలో మంచినీటికి అత్యధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. కాలువల వెంబడి ఎవరు కూడా అనధికారికంగా నీటిని వాడకుండా గట్టి నిఘా ఉంచాలని విద్యుత్తు పోలీసు శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.చేపల చెరువులకు ఎట్టి పరిస్థితుల్లో నీటిని వినియోగించకుండా నియంత్రించాలన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తిగా నింపేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.రాత్రిపూట అధికార బందాలు గస్తీ చేసి నీటి అక్రమ వాడకాన్ని నిరోధించాలన్నారు.షెడ్యూల్ ప్రకారం ఏ గ్రామానికి ఎంత నీరు కావాలో సామర్థ్యం మేరకు ప్రణాళికలను పక్కాగా అమలు చేయాలన్నారు.ఎన్ని మంచినీటి పథకాలు ఉన్నాయి ఎన్ని గ్రామాలు ఉన్నాయి నీరు ఎన్ని రోజులు ఇవ్వగలరు అనే అంశాల పైన అధికారులకు సరైన అవగాహన ఉండాలన్నారు.

ఐదేళ్లలో సమర్థవంతమైన పాలన అందించాం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - నందిగామ : కోట్లాది రూపాయలతో నందిగామను తీర్చిదిద్దామని నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు పేర్కొన్నారు. శుక్రవారం నందిగామ పట్టణంలోని 6వ వార్డులో ముస్లిం బజార్‌లో ప్రతి గడపకు తిరుగుతూ... ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నందిగామ మాజీ మున్సిపల్ చైర్మన్ యరగొర్ల లక్ష్మీ, ఎంఎల్ఎ మొండి తోక జగన్ మోహన్ రావును ఆశీర్వదించారు. నంది గామలో ప్రజలకు మంచి చేస్తున్నా... ప్రతిపక్ష టిడిపికి నచ్చటం లేదన్నారు. కోర్టులను ఆశ్రయించి, చేస్తున్న ప్రతి అభివృద్ధి పనిని అడ్డుకునేందుకే ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు రోడ్డు విస్తరణ పనులు - డివైడర్ నిర్మాణ పనులను అడ్డుకున్నారని, తమకు అవకాశం కల్పించిన నందిగామ నియోజకవర్గ ప్రజలకు మరింత మంచి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిని ఆకాంక్షించే ప్రతి ఒక్కరు. తనకు మద్దతివ్వాలని ఎంఎల్ఎ కోరారు. టిడిపి పాలనలో నందిగామలో అవినీతి, దోపిడీ తప్పితే ప్రజలకు, పట్టణానికి చేసింది ఏమీ లేదన్నారు. ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో మొండితోక జగన్మోహన్‌రావు

దుర్గమ్మ దర్శనానికి తరలి వచ్చిన యాత్రికులు

ప్రజాశక్తి , వన్ టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, ఈరోజు శుక్రవారం సంద ర్భంగా అమ్మవారి, స్వామి వారి దర్శనార్థం విశేష ముగా యాత్రికులు తరలి వచ్చారు. విచ్చేసిన యాత్రికుల రద్దీ, వేసవి దృష్ట్యా యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం వారు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మజ్జిగ పంపిణీ, క్యూ లైన్‌లపై చలువ పందిళ్ళు ఏర్పాటు, కాళ్ళు కాలకుండా వైట్ పెయింట్ తదితరాలు ఏర్పాటు చేశారు. నిత్య ఆర్జిత సేవలైన శ్రీ స్వామి వారి అభిషేకం, శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, శ్రీచక్రనవావరణార్చన, చండీహోమం, శాంతికళ్యాణం, ఇతర సేవల్లో విశేషంగా పాల్గొని, శ్రీ అమ్మవారిని స్వామివారిని దర్శించుకున్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

ఎన్నికలపై సదస్సు

ప్రజాశక్తి వీరులపాడు : వీరుల పాడు మండలంలోని నరసింహారావుపాలెంలో నందిగామ ఎసిపి డాక్టర్ బి.రవికిరణ్ ఎన్నికలపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుగుతాయని ఎలాంటి, అపోహలకు లోను కావద్దని సూచించారు. నచ్చిన పార్టీకి వేయాలని అన్నారు. ఓటు హక్కు రాజ్యాంగం ద్వారా సంక్రమించిందని దాన్ని ప్రతి ఒక్కరూ నిర్భయంగా భయం పక్షపాతం లేకుండా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహాలక్ష్ముడు, సిబ్బంది పాల్గొన్నారు.

కొండప్రాంతాన్ని పట్టించుకోని పాలకులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గ ఇండియా కూటమి అభ్యర్థి జి.కోటేశ్వరరావు గెలుపు కొరకు శుక్రవారం ఉదయం 50వ డివిజన్ జోడుబొమ్మల సెంటర్ వద్ద నుండి ప్రచార యాత్ర బయలుదేరింది. ఈ యాత్ర చింతల మాలపల్లి, టైలర్ పేట, నన్నేసాహెబ్ వీధి, గొల్లపాలెం గట్టు, బంక కామరాజు వీధి, మహంతిపురం, ఖాదర్ సెంటర్ మీదుగా నైజాం గేటు సెంటర్ వరకు జరిగింది. ఈ సందర్భంగా జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ కొండ ప్రాంతాలలో పేదలు ఇల్లు నిర్మించుకొని నివాసం ఉండేందుకు వారికి అన్ని రకాల సౌకర్యాలను కల్పించింది సిపిఐ కాలంలోనే నని, మెట్లు, మంచినీరు, వీధిలైట్లు, కాలువల నిర్మాణం చేపట్టి వారికి ఏ విధమైన కష్టం రాకుండా చూసుకున్నది సిపిఐ అన్నారు. కానీ ఆ తర్వాత గెలిచినవారు కొండ ప్రాంత ప్రజలను ఏమాత్రం పట్టించుకోలేదని వాపోయారు. వర్షాలు వస్తే ఎక్కడ కొండ రాళ్లు మీద పడతాయో భయంతో జీవిస్తున్నారని అన్నారు.

వ్యాపారులతో మాట్లాడుతున్న కోటేశ్వరరావు

మళ్లీ సిపిఐ ని గెలిపించడం ద్వారా కొండప్రాంతాల అభివృద్ధిని కొనసాగించుకో వచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, కార్యదర్శి వర్గ సభ్యులు పంచదార్ల దుర్గంబ, యువజన సమైక్య నాయకులు లంకా గోవిందరాజులు, లంకే సాయి, సిపిఎం నాయకులు బోయి సత్య బాబు, గాదె ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పలు అంశాలపై పాస్టర్స్ ఫెడరేషన్ తీర్మానం

ప్రజాశక్తి - భవానీపురం : సంక్షేమానికి, కనీస అవసరాలకు సంబంధించిన పలు అంశాలను ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ నాయకులు తీర్మానించారు. శుక్రవారం బందరురోడ్డులోని లెమెన్‌ట్రీ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు తీర్మానాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఫెడరేషన్ సభ్యురాలు డాక్టర్ వైఎస్.విమలరెడ్డి హాజరై దైవ సందేశాన్ని అందించారు. ఈ సమావేశంలో వివిధ సంస్థలకు చెందిన క్రైస్తవ నాయకులు బిషప్‌లు హాజరై మాట్లాడారు. అనంతరం ఎపిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి రెవ.జీవన్ కుమార్ మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి క్రైస్తవులకు, పాస్టర్లకు అందజేసిన పలు అభివృద్ధి పథకాల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మరికొన్ని అంశాలను తీర్మానంలో చేర్చారు. క్రిస్టియన్ శ్మశాన వాటికలు నిర్మించాలని, చర్చిల నిర్మాణాలకు అనుమతులు కావాలని, పాస్టర్లకు గౌరవ వేతనం రూ.5 నుండి రూ.10 వేలకు పెంచాలని వారు కోరారు. చర్చిలు, చర్చిల స్థలాల రెగ్యులైజేషన్ సదుపాయం కల్పించాలని, పాస్టర్లకు మ్యారేజ్ లైసెన్స్ కల్పించాలని, మైనార్టీ భద్రతా బిల్లు చేయాలని,

సమావేశానికి హాజరైన పాస్టర్స్ ఫెడరేషన్ సభ్యులు

ప్రభుత్వ నిధులు మైనార్టీ సంస్థలకు పూర్తిగా సకాలంలో అందించాలని తీర్మానంలో పేర్కొన్నారు. చట్టసభల్లో క్రైస్తవులకు అవకాశం కల్పించాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిఎస్ఐ కృష్ణా గోదావరి డయాసిస్ గ్రూపులు తండ్రి, బిషప్ కొర్నేలియస్, బిషప్ ఎబినేజర్, డాక్టర్ వైఎస్ థామస్ రెడ్డి, రెవ.రెబ్బ ఇమ్మానియేల్, రెవ.కె.ప్రభాకర్, ఇతర క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గంపలగూడెం : గేదెను తప్పించబోయి కల్వర్టును ఢీకొన్న బైక్ ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా, మరో వ్యక్తి గాయాలపాలైన సంఘటన శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డు జంక్షన్ వద్ద జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... తిరువూరు మండలం చింతలపాడు గ్రామానికి చెందిన కొంగల కృష్ణ (34) మృతి చెందగా, అదే గ్రామానికి చెందిన జుంజునూరు కృష్ణ గాయాల పాలయ్యాడు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో మందులు కొనుగోలుకు గంపలగూడెం రాగా, తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో బాధితుల్ని తోటములకు చెందిన ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకురాగా, మెరుగైన వైద్యానికి తిరువూరు తరలిస్తుండగా మార్గమధ్యలో కృష్ణ మృతి చెందాడు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మతదేహాన్ని పోస్టుమార్టం

నిమిత్తం తిరువూరు తరలించారు. క్షతగాత్రుని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య స్వప్న ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీను తెలిపారు.

వైసిపి పశ్చిమ అభ్యర్థి ఆసిఫ్ ప్రచారం

ప్రజాశక్తి - భవానీపురం : స్థానిక ప్రజల అండతో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో గెలిచి ఈ సీటును సిఎం జగనన్నకు గిఫ్ట్‌గా ఇస్తానని వైసిపి అభ్యర్థి షేక్ ఆసిఫ్ చెప్పారు. స్థానిక గట్టు వెనుక 43వ డివిజన్ ఊర్మిళానగర్ ప్రాంతంలో శుక్రవారం ఆసిఫ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ రాజకీయ స్వార్థం కోసం వద్ధులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, కొండ ప్రాంత ప్రజలను టిడిపి, బిజెపి, జనసేన కూటమి ఇబ్బంది పెడుతోందని మండిపడ్డారు. సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ గత 58 నెలలుగా వాలంటీర్ల ద్వారా లబ్ధిదారులకు తమ గడప వద్దే సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు వాలంటీర్ల సేవలను దూరం చేయడం ద్వారా ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలనే దురుద్దేశంతో ఎల్లో కూటమి కుట్రలు చేసి పింఛనుదారులను రోడ్డుపాలు చేసిందన్నారు. సకాలంలో వారికి పింఛన్లు అందకుండా తీవ్ర ఒత్తిడికి గురిచేస్తోందన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా

వ్యాపారితో మాట్లాడుతున్న ఆసిఫ్

కొందరికి టిడ్కో ఇళ్ల కేటాయింపు పత్రాలు ఇవ్వలేకపోయామని, జూన్‌లో జగనన్న ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రతి లబ్ధిదారులకు ఇళ్లు పంపిణీ చేస్తామని చెప్పారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న స్థానికుడనైన తనకు ఒక్కసారి అవకాశం కల్పించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ కోటిరెడ్డి, వైసీపీ నాయకులు బెవర నాగేశ్వరరావు, కరీం ఖాన్, ఎస్వీ రెడ్డి, మాదాల తిరుపతిరావు, సూరసాని రామిరెడ్డి, కంది శ్రీనివాసరెడ్డి, పద్మ, రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

సుజనా గెలుపునకు సహకరించండి

ప్రజాశక్తి - భవానీ పురం : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి గెలుపునకు తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి, ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాసుద్దీన్ (ఐజా)ను బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ కోరారు. శుక్రవారం భవానిపురంలోని ఐజా కార్యాలయంలో ఆయనను కలిసిన శ్రీరామ్ ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ వర్గాల్లో, ప్రజల్లో మంచి పట్టు ఉన్న మీరు సుజనా చౌదరికి ముస్లిం మైనార్టీల ఓట్లు ఎక్కువగా పడేలా చూడాలని గయాసుద్దిన్‌ను కోరారు. ఐజా మాట్లాడుతూ సుజనా చౌదరి గెలుపునకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బి శివకుమార్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జనమంతా జగన్ వెంట : విమలాభాను

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రానున్న ఎన్నికల్లో వైసిపిదే విజయం అని ప్రతి సర్వే జగన్ విజయాన్ని చూచిస్తున్నాయని విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భాను అన్నారు. పట్టణంలోని 2వ వార్డ్‌లో జగనన్న ప్రభుత్వంలో చేసిన మంచిని వివరిస్తూ నియోజకవర్గంలో ఉదయభాను చేసిన అభివృద్ధిని తెలియజేస్తూ మరొకసారి గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించిన విమలభాను కోరారు.

నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గం ఐక్య పాస్టర్ ఫెలోషిప్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక తిరుమలగిరి రోడ్డులో ఉన్న జీసస్ కాసు మినిస్ట్రీ చర్చిలో జరిగిన నియోజక వర్గ పాస్టర్ల వత్సవాయి, జగ్గయ్య పేట మండలం, జగ్గయ్యపేట టౌను నుండి అధిక పాస్టర్ల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా వి.జెజె.భాస్కరరావు, సెక్రెటరీగా మేకల ఆనందరావు, జాయింట్ సెక్రెటరీ ఏసేపు, ఉపాధ్యక్షులుగా టి.ప్రకాష్‌రావు, సలహాదారుడుగా యేసయ్య ఎన్నికయ్యారు.

శాంతిభద్రతలకు సహకరించాలి

ప్రజాశక్తి - తిరువూరు : తెలంగాణా సరిహద్దునున్న తిరువూరు మండలంలోని పెద్దవరం, ఎర్రమాడు గ్రామాల్లో శాంతి భద్రతలకు ఆటంకం రాకుండా ప్రజలు సహకరించాలని ఎస్ఐ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. సార్వత్రిక ఎన్నికలు త్వరలో జరగనున్నందున ఎటువంటి అల్లర్లు, గొడవలకు పాల్పడకుండా ప్రశాంతమైన వాతావరణం గ్రామాలు ఉండాలని తెలిపారు. తెలంగాణ గ్రామాల నుండి మద్యం డబ్బులు తీసుకొస్తే కట్టిన చర్యలు తీసుకుంటామన్నారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన వ్యక్తులు ఈగ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతుంటే అటువంటి వారి పేర్లను పోలీసులు దృష్టికి తీసుకురావాలని కోరారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ

విద్యార్థుల భవిష్యత్తుకు సాంకేతికత దోహదం

ఎస్ఆర్‌జిఇసి వార్షికోత్సవ వేడుకలో ప్రొఫెసర్ చంద్రశేఖర్

మాట్లాడుతున్న చంద్రశేఖర్, విద్యార్థినికి సర్టిఫికెట్ అందజేస్తున్న కళాశాల యాజమాన్యం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు సాంకేతికత ఎంతగానో దోహదపడుతుందని రాజీవ్‌గాంధీ నాలెడ్జ్ టెక్నాలజీస్ నూజివీడు డైరెక్టర్ ఆఫ్ ప్రొఫెసర్ ఎం.చంద్రశేఖర్ అన్నారు. స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ 26వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా జరిగాయి. తొలుత కళాశాల విద్యార్థిని బి.కల్యాణి స్వాగత నృత్యం ద్వారా అతిథులకు ఆహ్వానం పలికారు. కళాశాల గీతాన్ని విద్యార్థినులు కాత్యాయిని, షణ్ముఖ ప్రియలు ఆలపించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.బుర్రా కరుణకుమార్ అధ్యక్షత వహించి ప్రారంభోపన్యాసం చేసి, కళాశాల వార్షిక నివేదికను సమర్పించారు. అకడమిక్ టాపర్‌గా నిలిచిన ఇఇఇ విభాగం విద్యార్థిని అప్పినీడి తేజశ్రీ తన అనుభవాలను వివరించారు. ప్రొఫెసర్ ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ 25 సంవత్సరాలు చరిత్ర కలిగిన శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ లో ఉన్నత విద్యను అభ్యసించడం అదృష్టమని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు విభాగాల వారీగా బంగారు పతకాలను, నగదు బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్‌లను అందజేశారు. ముఖ్యఅతిధి ప్రొఫెసర్ ఎం.చంద్రశేఖర్‌ను కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ సత్యనారాయణరావు వల్లూరుపల్లి, కో సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రామకృష్ణ వల్లూరుపల్లి, ప్రమోటర్ సొసైటీ అధ్యక్షులు వల్లభనేని సుబ్బారావు, ఉపాధ్యక్షులు కె.వి.కృష్ణారావు సత్కరించారు. అనంతరం సాంస్కృతిక విభాగం కోఆర్డినేటర్ డా.రంగాబాబు ఆధ్వర్యంలో మానసిక ఉల్లాసానికి, ఉత్సాహానికి విద్యార్థులు మరియు అధ్యాపకులచే పలు సంగీత, నత్య, సాంస్కృతిక మరియు సందేశాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా కళాశాల మహిళా అధ్యాపకులచే స్త్రీ స్వభావ శక్తి పై నిర్వహించిన నృత్యం ఎంతగానో ఆకట్టుకుంది. కళాశాల అధ్యాపకులు ఆలపించిన పాటలు, నృత్యాలు, సందేశాత్మక లఘునాటికలు ప్రేక్షకులను అలరించాయి.

విద్యావికాస్‌లో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-గుడివాడ: విద్యావికాస్ పాఠశాలలో బ్లూమ్స్‌లో యుకేజి పూర్తి చేసుకున్న చిన్నారులకు ప్రైమరీ తరగుతులకు స్వాగతం పలకుతూ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక బైపాస్ రోడ్డులోని విద్యావికాస్ పాఠశాల ఆవరణలో యుకేజీ పూర్తి చేసిన విద్యార్థులకు డైరెక్టర్లు ముప్పాళ్ళ సుబ్బారావు, కొమ్మినేని సాంబశివరావులు సర్టిఫికేట్లను అందజేశారు. అనంతరం ఘనంగా గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇంగ్లీష్ లాంగ్వేజ్ హారిజన్స్ అనే ప్రోగ్రాం నిర్వహించి, చిన్నారులను అభినందించడం జరుగుతుందన్నారు.

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-గూడూరు: పెడన వైసిపి కార్యాలయంలో గూడూరు మండలం నుంచి టిడిపికి చెందిన సుమారు వంద మంది ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాము, ఎంపి అభ్యర్థి చంద్రశేఖర్ సమక్షంలో శుక్రవారం వైసిపిలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

రంజాన్ ప్రార్థనలు

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలంలోని అన్ని గ్రామాల్లోని మసీదులలో శుక్రవారం రంజాన్ నెల చివరి రోజు కావడంతో జుమాతుల్ విధ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండలంలోని ముస్తాబాద్ గ్రామంలోని మస్జిద్ నందు హాఫీజ్ హసీన్ ఇక్బాల్ ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాఫీజ్ హసీన్ ఇక్బాల్ సందేశమిచ్చారు.

'శ్మశానవాటిక అభివృద్ధికి సహకరించాలి'

ప్రజాశక్తి-చల్లపల్లి: చల్లపల్లి నారాయణరావు కాలనీలో 1996లో కేటాయించిన ముస్లిం శ్మశానవాటిక ఖబరస్థాన్ అభివద్ధికి దాతలు సహకరించాలని కమిటీ పెద్దలు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కాలనీలోని చిల్లలవాగు పక్కన ఉన్న ఈ 80 సెంట్ల శ్మశాన వాటిక స్థలానికి ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఖురాన్ గురువులచే శంకుస్థాపన చేయించారు. ఈ సందర్భంగా కమిటీ కార్యదర్శి సయ్యద్ మతీన్ మాట్లాడుతూ 1996 నుంచి దాదాపు 300 ముస్లిం కుటుంబాలకు కాలనీలో జీవిస్తున్నా స్మశాన వాటిక స్థలానికి మౌళిక సౌకర్యాలు లేకపోవటంతో వినియోగించుకునే అవకాశం లేకుండా వధాగా ఉందని తెలిపారు. కాలనీలో ఎవరైనా ముస్లింలు చనిపోతే మూడు కిలోమీటర్లు దూరంలో గ్రామంలోని పెద్ద మస్జీద్ వద్ద ఉన్న స్మశాన వాటికకు తీసుకొని వెళ్లి ఖననం చేయాల్సి వస్తోందని తెలిపారు. ఈ స్మశానంలో ప్రహరీ నిర్మాణం, వజూ ఖానా, విద్యుత్ సదుపాయం, మోటారు ఏర్పాటు, జనాజా నమాజు కోసం షెడ్డు, సిమెంట్ రోడ్డు, కాలనీ నుంచి స్మశాన వాటిక వరకూ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్ట వలసి ఉందన్నారు. ప్రస్తుతం స్మశాన వాటికలో ఖనన కార్యక్రమాలు చేసుకునేందుకు వీలుగా ప్రహరీ నిర్మాణానికి దాతలు తమవంతు సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు షేక్ మహమ్మద్ అబూ సయ్యద్ షరీఫ్, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్మశానవాటికకు శంకుస్థాపన చేస్తున్న ముస్లిం పెద్దలు

'రాక్షస కళ' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ: మండల పరిధిలోని అశ్వరావుపాలెం గ్రామానికి చెందిన సనక సుధీర్ రచించిన 'రాక్షస కళ' అనే పుస్తకాన్ని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆవిష్కరించారు శుక్రవారం బుద్ధ ప్రసాద్ ఇంటి వద్ద జరిగిన ఓ కార్యక్రమంలో పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత వెంకట సుధీర్ మాట్లాడుతూ నేటి కాలంలో రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలిపేలా ఈ పుస్తకంలో చెప్పినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ పుస్తకాన్ని అధ్యయనం చేయాలని కోరారు. విజ్ఞానాన్ని ఆదరించే బుద్ధ ప్రసాద్ తన పుస్తకంలో ముందుమాట రాయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండలి వెంకట్రాం, యాసం చిట్టిబాబు, గుడివాడ శేషుబాబు, భోగాది శివ విష్ణువర్ధన్, లుక్కా శ్రీనివాసరావు, బచ్చు రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి హయాంలో ప్రజలపై భారాలు : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మచిలీపట్నం నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్ర శుక్రవారం మచిలీపట్నం నగర కార్పొరేషన్ 46వ డివిజన్ నారాయణపురంలో బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అధిక ధరలు, పన్నులు, ఛార్జీల రూపంలో వైసిపి ప్రభుత్వం ఒక్కో కుటుంబంపై ఎనిమిది లక్షల రూపాయల భారం మోపిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పది రూపాయలు ఇచ్చి వంద దోచుకుంటున్నడని, ఆటో డ్రైవర్లకు పదివేలు ఇచ్చి పెట్రోల్, డీజిల్, పోలీస్ జరిమానాలు, గ్రీన్ టాక్స్, మద్యం రేట్లు పెంచి లక్ష కొట్టేస్తూ మోసం రూపాయలు దోచుకుంటున్నారని విమర్శించారు. ఎన్నికలకు ముందు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని అధికారంలోకి రాగానే నిరుద్యోగులను మోసం చేశాదన్నారు.

10న గంగానమ్మ సంబరం

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగానమ్మ అమ్మవారి 49వ జాతర మహోత్సవం సందర్భంగా శనివారం ఆలయ ధర్మకర్త కోట యుగంధర్ దంపతులతో గణపతి పూజ, మండపారాధన, అఖండ స్థాపన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం అమ్మవారి పుట్టింటివారైనా కంచర్లపల్లి గోత్రికులు తీసుకువచ్చిన చీర అలంకరించి ఊరేగింపు చేయనున్నట్లు పేర్కొన్నారు. మొదటగా కోడూరు పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి ఆయుధ పూజ చేసి అనంతరం నెల రోజుల పాటు కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో గ్రామోత్సవాన్ని నిర్వహిస్తారు. వారం రోజుల పాటు జరిగే గ్రామోత్సవాన్ని, ఈ నెల 10వ తేదీన జరిగే గంగానమ్మ అమ్మవారి గుడి సంబరాన్ని జయప్రదం చేయాలని ఆలయ పూజారి కొమ్మూరి శ్రీనివాస శర్మ, కోట యుగంధర్ కోరారు.

ఇంగ్లీషుపై పట్టు అవసరం : శ్రీనివాసరావు

ప్రజాశక్తి-గన్నవరం: జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలంటే ఆంగ్లంలో పట్టు అవసరమని వికెఆర్ కళాశాల డి.శ్రీనివాసరావు తెలిపారు. గన్నవరం మండలం కేసరపల్లి లోని వేములపల్లి కోదండరామయ్య డిగ్రీ, ఇంటర్ కళాశాలలో గడిచిన నెల రోజుల నుంచి బెంగళూరుకు చెందిన ఉన్నతి సంస్థ ఆధ్వర్యంలో (యునెక్ట్స్)ఆంగ్లభాషలో రాణింపు శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సంద ర్భంగా శ్రీనివాసరావు.. మాట్లాడుతూ ఆంగ్లభాషలో పట్టు సాధించడం విద్యార్థుల జీవితానికి కీలకమని తెలిపారు. జీవితంలో చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగంలో చేరి రాణించాలంటే ఇంగ్లీషులో ధారాళంగా మాట్లాడగలిగే శక్తిని పెంచుకోవాలన్నారు. మాత భాషతో పాటు ఇంగ్లీషులోనూ రాణించిన వారికి ప్రపంచంలో ఎక్కడైనా బ్రతకగలిగే సామర్థ్యం వస్తుందన్నారు. అనంతరం ఇంగ్లీషులో శిక్షణ ఇచ్చిన నగీనాను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ అధ్యాపకురాలు జననీ, నవీన్, సుధీర్, రాంబాబు, నాగరాజు, శ్యామల పాల్గొన్నారు.

బందరు పోర్టుతో ఉద్యోగావకాశాలు

జనసేన బందరు పార్లమెంట్ అభ్యర్థి బాలశౌరి

ప్రజాశక్తి-గుడివాడ : భావితరాల మనుగడ కోసం జనసేన, టిడిపి, బిజెపిలకు అధికారం ఇస్తే యువతకు ఉద్యోగావకాశాలు అందుబాటులోకి వస్తాయని జనసేన బందరు పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి అన్నారు. శుక్రవారం స్థానిక వికెఆర్ వివిఎన్‌బి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సమన్వయంతో ఐక్యతతో పనిచేస్తే గెలుపు ఖాయమన్నారు. మచిలీపట్నం పోర్టు నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేసి రూ.400 కోట్లు రుణాలు మంజూరు చేయడం వల్ల నేడు అది కార్యరూపం దాల్చి శరవేగంగా పనులు జరుగుతున్నాయన్నారు. దీని నిర్మాణం వల్ల యువతకు ఉద్యోగావకాశలు ఎక్కువగా వస్తాయన్నారు. గుడివాడ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రత్యేకంగా కేంద్ర మంత్రి గడ్కరితో మాట్లాడి 325 కోట్లతో నిధులు విడుదలకు కృషి చేయడం వల్ల నేడు ఫ్లైఓవర్ బిడ్జి పనులు శరవేగంగా జరుతున్నాయన్నారు. టిడిపి గుడివాడ అభ్యర్థి వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడ ప్రాంతం కొద్దిగా అయిన అభివృద్ధి చెందిందంటే అది ఎంపి బాలశౌరి పుణ్యమేనన్నారు. మళ్లీ ఆయన ఎంపిగా గెలిచిన వెంటనే గుడివాడ- కంకిపాడు రోడ్డును నిర్మించాలని, నియోజకవర్గంలో తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. తొలుత స్థానిక ఎఎన్ఆర్ కళాశాల నుండి పట్టణంలో భారీ ఉరేంగింపుతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, బిజెపి రాష్ట్ర నాయకులు రామినేని వెంకటకృష్ణ, బిజెపి జిల్లా కార్యదర్శి గుత్తికొండ శ్రీరాజబాబు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ పిన్నమనేని బాబ్జీ, జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి బందరు పార్లమెంట్ అభ్యర్థి బాలశౌరి

డ్రైవింగ్ శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందచేత

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : డ్రైవర్ల సాంకేతిక పరిజ్ఞానం రహదారిభద్రతకు దోహదపడుతుందని, రవాణారంగంతోపాటు ఏ రంగంలో రాణించాలన్నా నైపుణ్యం పెంపొందించుకోవాలని ప్రముఖ పారిశ్రామికవేత్త, లోకేష్ ఫౌండ్రీస్ చైర్మన్, ఏపీ మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజస్ ఇండస్ట్రీస్ (సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సంఘం) అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బాయన వెంకట్రావు అన్నారు. ది కష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ మోడల్ డ్రైవింగ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ అండ్ రీసెర్చ్ సెంటరు (అంపాపురం)లో డ్రైవింగ్ శిక్షణ పూర్తిచేసుకున్న 1069వ బ్యాచి ట్రైనీలకు, రక్తదానం చేసినవారికి బాయన వెంకట్రావు శుక్రవారం సర్టిఫికెట్లు అందచేశారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన అసోసియేషన్ అధ్యక్షులు నాగుమోతు రాజా మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల మేరకు డ్రైవింగ్ స్కూలులో సిమ్యులేటర్లు, బయోమెట్రిక్ హాజరు తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వైవి ఈశ్వరరావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అతివేగంతో వాహనం నడపవద్దని అన్నారు. మాజీ అధ్యక్షులు తుమ్మల లక్ష్మణస్వామి మాట్లాడుతూ డ్రైవర్ వత్తి పట్ల చులకన భావన తగదని, సామాజికంగా డ్రైవర్ పాత్ర కీలకమైందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అల్లాడ వీరవెంకటసత్యనారాయణ, కార్యదర్శి రావి శరత్ బాబు, కోశాధికారి పొట్లూరి చంద్రశేఖరరావు, స్టోర్స్ కార్యదర్శి కోనేరు జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

9న 'రాజ్యాంగ శ్రవణం'

ప్రజాశక్తి - విజయవాడ : ఉగాది పండుగ సందర్భంగా ఈనెల 9వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు నగరంలోని గవర్నరుపేట ఎంబి విజ్ఞాన కేంద్రం 4వ అంతస్తులో "రాజ్యాంగ శ్రవణం" జరుగుతుంది. మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం, కామ్రేడ్ జీఆర్‌కె - పోలవరపు సాంస్కృతిక సమితి ఆధ్వర్యాన జరిగే ఈ కార్యక్రమంలో ఐలు జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర రాజేంద్ర ప్రసాద్, సిద్ధార్థ లా కళాశాల ప్రిన్సిపాల్ చెన్నుపాటి దివాకర్ బాబు, పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు, కామ్రేడ్ జీఆర్‌కె - పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ల నారాయణరావు, ఎంబి విజ్ఞాన కేంద్రం బాధ్యులు యు.వి.రామరాజు పాల్గొంటారు. అనంతరం డాన్స్ మాస్టర్ చందు ఆధ్వర్యాన గాయత్రీ బృందం నృత్యాలను ప్రదర్శిస్తారు.

వడదెబ్బకు వద్ధుడు మృతి

ప్రజాశక్తి - వత్సవాయి : వడదెబ్బకు ఓ వద్ధుడు మతి చెందిన సంఘటన ఎన్‌టిఆర్ జిల్లా వత్సవాయి మండలం చిట్యాల గ్రామంలో చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన మొండితోక వీరస్వామి (78) వడదెబ్బకు మరణించాడు. వారం రోజుల నుండి ఎండ వేడిమి ఎక్కువగా ఉండటంతో ఇంటి వద్దే ఉన్న వీరస్వామి వడదెబ్బ తలిగి తుది శ్వాస విడిచాడు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

ఎన్నికల నిర్వహణకు పక్కా ప్రణాళిక

మీడియాతో ఎన్‌టిఆర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నిష్పక్షపాత, పారదర్శక ఎన్నికల నిర్వహణకు పక్కా ప్రణాళికతో సిద్ధంగా ఉన్నామని ఎన్‌టిఆర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ అతిధి గహంలోని సమాచార పౌర సంబంధాల శాఖ మీడియా సెంటర్లో శుక్రవారం జిల్లాలో ఎన్నికల నిర్వహణ సన్నద్ధత, ఎన్నికల ప్రణాళిక తదితర అంశాలపై ఆయన మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 18న ఎన్నికల నోటిఫికేషన్ జారీ నుండి నామినేషన్ స్వీకరణ, పరిశీలన, ఉపసంహారణ మే 13న నిర్వహించే పోలింగ్, జూన్ 4న నిర్వహించే కౌంటింగ్ ప్రక్రియలకు నిర్దిష్ట ప్రణాళికతో ఏర్పాటు చేసుకొని సిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని చెప్పారు. నియమావళిని ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా పర్యవేక్షిస్తూ జిల్లాలో మార్చి 16 నుండి ఇప్పటి వరకు 6 కోట్లా 25 లక్షల విలువైన నగదు, లిక్కర్, డ్రగ్స్, గోల్డ్ తదితర విలువైన వస్తువులను సీజ్ చేసినట్లు చెప్పారు. 4,300 లీటర్ల లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

విఎంసి కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతి

పజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా అడిషనల్ కమిషనర్ (జనరల్) మహేష్, అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి.సత్యవతి, కార్పొరేషన్ సిబ్బంది సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ

వేడుకలలో మేనేజర్ బి శ్రీనివాస్ పాల్గొన్నారు.

'స్వీప్' ద్వారా ఓటర్లలో చైతన్యానికి కృషి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రత్యేకంగా, వినూత్నంగా స్వీప్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విజయవాడ బెంజ్‌సర్కిల్ వద్ద ఈవీఎం-బ్యాలెట్ యూనిట్ నమూనాను కలెక్టర్ డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ డా.పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్, సీనియర్ సిటిజన్స్ ఐకాన్ డా. జి.సమరం, స్వీప్ నోడల్ అధికారి యు.శ్రీనివాసరావు, అడిషనల్ కమిషనర్లు ఎ.మహేష్, సత్యవతి తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ విజయవాడ అర్బన్ పరిధిలో 85 శాతం వరకు ఓటింగ్ లక్ష్యంగా స్వీప్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా "నేను ఓటరు అయినందుకు గర్వపడుతున్నాను.. నేను తప్పకుండా ఓటు వేస్తాను" అని చాటిచెప్పేందుకు వీలుగా సెల్ఫీ పాయింట్‌ను ఏర్పాటు చేశారు.

కలెక్టరేట్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ : దేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, డీఆర్వో వి.శ్రీనివాసరావు తదితరులతో కలిసి బాబూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

సూర్యారావుపేట పిఎస్‌ను తనిఖీ చేసిన డిసిపి

ప్రజాశక్తి - విజయవాడ : డిసిపి అధిరాజ్ సింగ్ రాణా శుక్రవారం సౌత్ డివిజన్ పరిధిలోని సూర్యారావు పేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, ఎఫ్ఐఆర్, ఇండెక్స్, వివిధ క్రైమ్ రికార్డ్‌లను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. అనంతరం స్టేషన్‌కు వచ్చిన బాధితులతో మాట్లాడి వారి సమస్యలను చట్టపరిదిలో త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఐ వి.దుర్గారావు పాల్గొన్నారు.

సిపి కార్యాలయంలో జగ్జీవన్ రామ్‌కు నివాళి

ప్రజాశక్తి - విజయవాడ : మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధులు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా శుక్రవారం నగరంలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఇన్చార్జి డిసిపి (అడ్మిన్) కష్ణ మూర్తి నాయుడు, ఎస్‌బి ఎడిసిపి టి.కనకరాజు తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

1962 సంవత్సరం పాటిబండ్ల వెంకటనారాయణమూర్తి s/o. శ్రీ పాటిబండ్ల రామకృష్ణ గారి వద్ద క్రయం పొందిన దస్తావేజు నంబర్ 2425/1962, 1వ పుస్తకం వాల్యూం నంబర్ 937 , 350 ల , 353 పుటలు ద్వార మా తండ్రి గారైన లేట్ భర్తకి నర్సింహం s/o మల్లేష్ గారికి విజయవాడ సబ్ రిజిస్టర్ ఆఫీస్ నందు రిజిస్టర్ అయిన దస్తావేజు ది.02.04.2024 వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు నేను అనగా భర్తకి రవీంద్ర s/o నర్సింహం విజయవాడ గాంధీనగర్ ఐలాపురం హెూటల్ ఎదురుగా ఉన్న డిటిపి షాపు నుండి ఊర్వశి ఐనాక్స్ వస్తుండగా ఒక జ్యూట్ బ్యాగులో ఒరిజినల్ డాక్యుమెంట్స్ జిరాక్స్ కాపీస్ మరియు ఆధార్ కార్డు మరికొన్ని సర్టిఫికెట్లు ఉన్న బాగ్ పోయినది. ఎవరికైనా దొరికిన యెడలనా ఫోన్ నెంబర్ కి సమాచారం యిచ్చి అందజేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

నోట్ :తగిన పారితోషకం ఇవ్వబడును.

ఇట్లు
భర్త రవీంద్ర
Ph.no:8919922597,
గాంధీనగర్ విజయవాడ

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
విజయవాడ బ్రాంచి ఆఫీసులు -
-బోడెమ్మ హోటల్ ప్రక్కన, బి ఆర్ పి రోడ్, 1 టౌన్.
-శ్రీ కృష్ణ నిలయం, బ్యాంక్ఆఫ్ బరోడా పైన, ఏలూరు రోడ్డు, గవర్నర్‌పేట.
- జమ్మిచెట్టు సెంటర్, మోడరన్ అకాడమీ కాలేజి ప్రక్కన, మొఘల్‌రాజపురం.
- # 43-144-5, ఫస్ట్‌ఫ్లోర్, పైపులరోడ్డు, రామాలయం గుడి ఎదురు, అజిత్‌సింగ్‌నగర్. ఫోన్ : 9121591614

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-04-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 491.60 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
VIJAYAWADA AREA CELL NO- 80088 12798

IN THE HONOURABLE COURT OF THE M.A.C.T.-CUM-1 ADDITIONAL DISTRICT JUDGE AT VIZIANAGARAM
M.O.P. 122 /2022

Between :
Gidijala Krishna and Others ...Petitioners
And:
Mekahala Ashok Kumar and Others ...Respondents

1st Respondent:
Mekahala Ashok Kumar s/o Sudhakar, Hindu, aged about 25 years, resident of Door No.1/48, 4th Floor, Vallabaneni Apartment, Currency nagar, Vijayawada, Driver of the Motor Cycle bearing No.TS 09 FG 3398.

Please take notice that the above named petitioner filed the above M.V.O.P. 122/2022 against you and others for claiming compensation on account death of wife of the 1st petitioner in a motor vehicle accident and the matter coming for your appearance and stands posted to **30-04-2024**, on that day your personally or through your Advocate attend before the Honorable Court at **10-30 A.M.**, failing which the Honorable Court will be heard and determined in your absence exparte as per Law.

P.S.R.MURTHY
Advocate,
Vizianagaram.
94403 45113
Place: Vizianagaram
Dt : 05.04.2024

సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ సామాజిక న్యాయాన్ని కాపాడటానికి బాబూ జగజ్జీవన్ రామ్ కృషి చేశారన్నారు. చిన్న వయసులోనే కుల వివక్షకు ఎదుర్కొన్న ఆయన చివరివరకు అట్టడుగు వర్గాల అభ్యున్నతికి శ్రమించారన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడారని కొనియాడారు. నేడు బిజెపి, మోడీ పాలనలో రాజ్యాంగ విలువల మూల సూత్రాలు నాశనమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో 400 సీట్లిస్తే రాజ్యాంగాన్నే మార్చేస్తామని బిజెపి నేతలు బహిరంగంగా ప్రకటిస్తున్నారని చెప్పారు. దీంతో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే బిజెపి-మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బిజెపి-మోడీకి ప్రత్యక్షంగా మద్దతునిస్తున్న టిడిపి, జనసేనలకు, పరోక్షంగా మద్దతునిస్తున్న వైసిపిలకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. ప్రభుత్వ రంగాన్ని, రిజర్వేషన్లను బిజెపి ప్రభుత్వం నాశనం చేస్తోందని, దళితులు, మైనారిటీలు, బలహీనవర్గాలపై దాడులు పెరిగిపోయాయని అన్నారు. బిజెపిపై నికరంగా పోరాడే కమ్యూనిస్టులు, వామపక్షాలు, అభ్యుదయవాదులు, లౌకికవాదులకు వచ్చే ఎన్నికల్లో బలం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా సామాజిక న్యాయం కోసం జరిగే ఉద్యమాలను బలోపేతం చేయాలని కోరారు.

బాబూజీ జీవితం ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ కార్మిక, వ్యవసాయం, ఆహారం, ఉపాధి-పునరావాసం ఇలా ఎన్నో శాఖలకు మంత్రిగా, ఉప ప్రధానిగా బాబూజీ 30 ఏళ్లకు పైగా చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ విజయ కష్ణన్ మాట్లాడుతూ ఉన్నతమైన కలలు కని.. సరైన మార్గంలో నడుస్తూ కష్టపడి వాటిని సాకారం చేసుకోవాలని సూచించారు. ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ బాబూజీ ఏ పదవి చేపట్టినా సమర్థవంతంగా నిర్వహించి, ఆ పదవులకు వన్నె తెచ్చారని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో దళితులపై జరిగే అన్యాయాలపైనా, అస్పృశ్యతపైనా పోరాటం చేసిన మహనీయులు బాబూజీ అని పేర్కొన్నారు. ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ సెక్రటరీ డా. మహేష్ కుమార్ రావిరాల, ఏపీఎస్‌సీసీఎఫ్‌సీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.చినరాముడు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్.. దేశ అభివద్ధికి బాబూజీ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి బి.విజయభారతి తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 15వ అదనపు జిల్లా జడ్జి, కృష్ణా, నూజివీడు వారి కోర్టులో
ఎఆర్‌బి.ఓ.పి. నెం. 57/2021

బిట్వీన్:
పాండురంగారావు ఈడె ...అప్లికెంట్
మరియు
M/s. శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, గుడివాడ, రి॥బై సీనియర్ మేనేజర్ మరియు ఇతరులు ...క్లైమెంట్/ రెస్పాండెంట్స్

టూ: 2వ రెస్పాండెంట్:
శ్రీ కిషోర్‌కుమార్ కొమవరపు, తండ్రి: కోటేశ్వరరావు, డోరు నెం. 4-16, పెంజంద్ర గ్రామం (పోస్ట్), గుడ్లవల్లేరు మండలం, కృష్ణా జిల్లా.

పై నెంబరు ఓ.పిలో పై కోర్టు వారి ఆర్డరు ప్రకారం మీకు ఎన్నిసార్లు నోటీసు పంపినన్నూ పుచ్చుకొనక ఎవేడ్ చేస్తున్నారు. పై నెంబరు ఓ.పిలో మీరు హాజరగు నిమిత్తం **ది. 19-04-2024వ తేదీకి శ్రీ కోర్టు వారు వాయిదా వేసినారు. సదరు తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, మీ తరపు వకీల్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమునందు పై కోర్టు వారిచే ఓ.పి. తీర్మానించబడును.

బోగోలు చంద్రశేఖరరావు
అడ్వకేట్, నూజివీడు
సెల్: 9182238726
నూజివీడు
ది.04-04-2024

మహారాజశ్రీ 15వ అదనపు జిల్లా జడ్జి, కృష్ణా, నూజివీడు వారి కోర్టులో
ఎఆర్‌బి.ఓ.పి. నెం. 58/2021

బిట్వీన్:
పాండురంగారావు ఈడె ...అప్లికెంట్
మరియు
M/s. శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, గుడివాడ, రి॥బై సీనియర్ మేనేజర్ మరియు ఇతరులు ...క్లైమెంట్/ రెస్పాండెంట్స్

టూ: 2వ రెస్పాండెంట్:
శ్రీ కిషోర్‌కుమార్ కొమవరపు, తండ్రి: కోటేశ్వరరావు, డోరు నెం. 4-16, పెంజంద్ర గ్రామం (పోస్ట్), గుడ్లవల్లేరు మండలం, కృష్ణా జిల్లా.

పై నెంబరు ఓ.పి.లో పై కోర్టు వారి ఆర్డరు ప్రకారం మీకు ఎన్నిసార్లు నోటీసు పంపినన్నూ పుచ్చుకొనక ఎవేడ్ చేస్తున్నారు. పై నెంబరు ఓ.పిలో మీరు హాజరగు నిమిత్తం **ది. 19-04-2024వ తేదీకి శ్రీ కోర్టు వారు వాయిదా వేసినారు. సదరు తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, మీ తరపు వకీల్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమునందు పై కోర్టు వారిచే ఓ.పి. తీర్మానించబడును.

బోగోలు చంద్రశేఖరరావు
అడ్వకేట్, నూజివీడు
సెల్: 9182238726
నూజివీడు
ది.04-04-2024

పెరిగిన ఎండలు... అల్లాడుతున్న ప్రజలు

నిర్మానుష్యంగా ఉన్న గన్నవరం రోడ్డు

ప్రజాశక్తి-గన్నవరం: మే నెల రాకముందే పెరుగుతున్న ఉష్ణోగ్రత తీవ్రతకు జనాలు అల్లాడిపో తున్నారు. జాతీయ రహదారి నిప్పుల కొలిమిలా మారుతోంది. రోడ్డు మీదనడుస్తుంటే మంటలు పుట్టే శగలు వస్తు న్నాయి. దీంతో ప్రయాణికులు బేజారెత్తిపోతున్నారు. రెండు రోజుల నుంచి ఉష్ణోగ్రత 40 నుంచి 42 డిగ్రీలకు పెరిగింది. దీంతో వడ గాలుల తీవ్రత అధికంగా ఉంటుంది. వద్ధులుబయటకు రావాలంటే భయ పడుతున్నారు. ఇప్పుడే ఇలాగుంటే మే నెలలో ఎలాగుంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఉదయం 9గంటలనుంచే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. 12 గంటలు అయ్యే సరికి ఎండ పెరిగి వడగాలులు వీస్తున్నాయి. జనాలు బయటకు రాకుండా ఇళ్లలోనే ఉంటున్నారు. వద్ధులు శీతల యంత్రాలు, ఫ్యాన్లు వద్దనే ఉండి పోతున్నారు. పనులున్నా సాయంత్రం 5 గంటల తర్వాతనే చేస్తున్నారు. నిత్యావసర వస్తువులు కావాలన్నా ఉదయం 10 గంటలలోపు, సాయంత్రం 6 గంటల తర్వాత బయలుదేరి దుకాణాలకు వెళ్తున్నారు. చెట్లు ఎక్కువ గా లేకపోవడంతో గాలి లేక ఉక్కపోతకు గురవుతున్నారు. మధ్యాహ్నం వేళలో విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఇళ్లలో ఉండలేక అల్లాడిపోతున్నారు. గన్నవరం నుంచి వెళ్తున్న జాతీయ రహదారిపై మధ్యాహ్నం 1 గంట తర్వాత పెద్దగా జనాల సంచారం కనిపించడం లేదు. వాహనాలు పెద్దగా వెళ్లడం లేదు. రోడ్డు ప్రక్కన చెట్లు కింద వాహనాలు ఆపుకుని డ్రైవర్లు స్వేద తీరుతున్నారు. గన్న వరం- ఆగిరపల్లి రోడ్డు, పురుషోత్తపట్నం- ముస్తాబాదరోడ్డు, కేసరపల్లి-సావరగూడెం రోడ్డు, తెంపల్లి రోడ్లలో జనాల సంచారం కనిపించడం లేదు. గ్రామాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని వద్ధులు చెబుతున్నారు. సాధారణ రోజుల్లో ఆరుబయట చెట్లు కింద కాసేపు స్వేద తీరుతున్నారు.ఇపుడు వడగాలుల దెబ్బకు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే ఆలోచిస్తున్నారు. మేనెలలో వేసవి మరింత ఎక్కువగా ఉంటుందని ఆందోళన చెందుతున్నారు.

చిరు వ్యాపారులకు ఇక్కట్లు

ఎండలు అధికంగా జనాలు బయటకు రాకపోవడంతో వ్యాపారాలు లేక చిరు వ్యాపారులు ఇబ్బ దులు పడుతున్నారు. పట్టణంలో రోడ్ల వెంట రోజువారీ వ్యాపారాలు చేసుకునేవారు 210 మంది ఉన్నారు. మామిడి కాయలు, కొబ్బరి బొండాలు, పండ్లు, కూరగాయలు విక్రయిస్తుంటారు. ఉదయం 11 గంటల తర్వాత వడగాలుల పాలిట పడుతున్నారు. జనాలు బయటకు రాకపోవడంతో వ్యాపారాలు ఉండటం లేదని అంటున్నారు. జీవనోపాధికి తప్పని పరిస్థితుల్లో ఎండలోనే ఉంటున్నామని, రోజంతా కూర్చునా ఉపయోగం ఉండటం లేదని వాపోతున్నారు. అరటి పండ్ల వ్యాపారులు రాత్రి పది గంటలకు కూడా రోడ్ల వెంటనే ఉంటున్నారు. కాయల్ని ఏదో రకంగా అమ్ముకుని వెళ్లామనే ఆశతో వేచి ఉంటున్నట్లు చెబుతున్నారు. ఈ వేసవి ఎండల్లో వ్యాపారాలు సాగవని అంటున్నారు. కూరగాయలు ఎండిపోవడంతో జనాలు కొనుగోలు చేయడం లేదు. దీంతో వారు ఆర్థికంగా నష్టపోతున్నారు.

శీతల పానీయాలకు డిమాండ్

ఎండల తీవ్రత వల్ల శీతల పానీయాలకు గిరాకీ ఏర్పడింది. కూల్ డ్రింక్స్ షాపులు యువకులతో కిటకిటలాడుతున్నారు. థమ్స్ అప్, మిరండా, ఫ్రూటీ వంటివి అధికంగా సేవిస్తున్నారు. ఐస్ క్రీమ్ పట్ల ఆసక్తి ఎక్కువగా చూపుతున్నారు. పిల్లలైతే వాటినే కొనుగోలు చేసి తినడం కనిపిస్తుంది. షాపు వద్ద కారు ఆగితే చాలు దాంట్లోని పిల్లలు దిగి లోపలకు వెళ్లి రూ.500 విలువైన హి మక్రీములు కొంటున్నారు. అంటే ఎండల నుంచి బయట పడేందుకు ఎంత తపన పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. కూల్డ్రింక్స్ వీపరీతంగా తాగేస్తున్నారు. ఫ్రూట్ జ్యూస్ షాపులు ఖాళీగా ఉం డటం లేదు. గ్లాసు ఒకటి రూ.20 నుంచి రూ.30 వరకు వసూలు చేస్తున్నారు. వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. కొబ్బరి బొండాలకు మంచి డిమాండ్ ఉంటుంది. కాయ ఒకటి రూ.50 పలుకుతోంది. చిన్న బాటిల్ రూ.70 తీసుకుంటున్నారు. ఎండల తీవ్రతలు తట్టుకోలేక తరలు పెరిగిన జనం కొబ్బరి నీళ్ళు తాగి స్వేద తీరుతున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ శారమ్మ

వేసవి కాలంలో మండుతున్న ఎండల పట్ల అప్రమత్తతో ఉండాలి. సాధ్యమైనంత వరకు ఉదయం 10 గంటల లోపు, సాయంత్రం 4గంటల తర్వాత ముఖ్యమైన పనులు చూసుకోవాలి. అత్యవసరమైన పనులుంటేనే మధ్యాహ్నం బయటకు రావాలి. బయటకు వెళ్లే సమయంలో తెల్లటి దుస్తులు ధరించడంతో పాటు ముఖానికి గుడ్డ కట్టుకోవాలి. మార్గం మధ్యలో కొబ్బరినీళ తాగాలి. మంచినీరు అధికంగా తీసుకోవాలి. పండ్ల రసాలు, జ్యూస్లు అధికంగా తీసుకుం టే శరీరంలో శక్తి పెరుగుతోంది. వడదెబ్బ నుంచి బయటపడేందుకు వీలుంటుంది. ఎండల్లో తిరిగితే ఓఆర్ఎస్ పాకెట్ను లీటరు నీటిలో కలిపి తాగితే పోయిన శక్తి తిరిగి వస్తుంది. ఏదైనా ఆ రోగ్య సమస్యలుంటే వెంటనే వైద్యులను కలుసుకోవాలి.

రేపు మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: లయన్ డాక్టర్ పుట్టగుంట వెంకట సతీష్ కుమార్ హెల్త్ ఫౌండేషన్ మరియు ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ కాకాని కళ్యాణ మంటపం లో ఉచిత మేగా సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు రమేష్ హాస్పిటల్స్ సీనియర్ జనరల్ మేనేజర్ కోనేరు కోటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఏప్రిల్ 7వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఈ క్యాంప్ మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగుతుందని చెప్పారు. ఈ శిబిరంలో సీనియర్ గుండె వైద్య నిపుణులు డా: జి. కష్ణ మోహన్, చిన్న పిల్లల గుండె వైద్య నిపుణులు డాక్టర్ వి. వాసు దేవ్, మెదడు మరియు నరాల వైద్య నిపుణులు డాక్టర్ ఎస్. బాలకష్ణ, షుగర్ మరియు థైరాయిడ్ నిపుణులు డాక్టర్ ఎస్. గోపాల దత్తా, జీర్ణకోశ వైద్య నిపుణులు డాక్టర్ బి. సాయి కిరణ్మయి, కీళ్లవాత వైద్య నిపుణులు జి. మమత, శ్వాసకోశ వైద్య నిపుణులు డాక్టర్ ఎన్. బాలకష్ణ, ఎముకలు మరియు కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ ఎన్. చేతన్, జనరల్ మెడిసిన్ డాక్టర్ జి. సతీష్ చంద్ర, గుండె వైద్య నిపుణులు డాక్టర్ అమర్ కాంత్ రాజ్ తదితరులు పాల్గొంటారని కోనేరు కోటేశ్వరరావు తెలిపారు. ఈ క్యాంప్ లో బి పి, షుగర్, ఈసిజి , గుండె స్కానింగ్, పల్మనరీ ఫంక్షన్ టెస్ట్, లివర్ ఫైబ్రో స్కాన్ పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

చెరకు తోటలో మహిళ మృతదేహం లభ్యం

వివరాలు సేకరిస్తున్న క్లూస్ టీం, పోలీసులు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

మండలంలోని తోట్లవల్లూరు శివారు కళాస్ మాలపల్లి గ్రామ ఎంపియుపి పాఠశాల వెనుక భాగంలో ఉన్న చెరకు తోటలో శు క్రవారం కుళ్లిన మహిళ మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పమిడిముక్కల సీఐ ఎం. కిషోర్ బాబు, తోట్లవల్లూరు ఎస్సై పి.విశ్వనాథ్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీం కు సమాచారం అందించి వివరాలు సేకరిస్తున్నారు. మహిళకు సుమారు 30 నుంచి 40 సంవత్సరాల మధ్యలో వయస్సు ఉండవచ్చునని పోలీసులు తెలిపారు. 15-20 రోజులు మధ్య చనిపోయి ఉండవచ్చునని భావిస్తున్నామన్నారు. మహిళా మృతదేహం కుళ్లిపోయి తలభాగం ఒకవైపున శరీర భాగం మరోవైపున ఉండడంతో అనేక అనుమానాలకు తావిస్తోందని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. మహిళ ఒంటిపై వస్త్రాలు కానీ చెప్పులు కానీ లేవని, ఏ విధమైన ఆధారాలు లభ్యం కాలేదని ఎస్ఐ విశ్వనాథ్ తెలిపారు.

విధ్వంసకర పాలన అంతానికే కూటమి : బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ: రాష్ట్రంలో విధ్వంసకర పాలన అంతానికి జనసేన, టిడిపి, బిజెపి కూటమిగా ఏర్పడ్డాయని మాజీ ఉపసభాపతి, అవనిగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ తెలిపారు శు క్రవారం ఆయన స్వగృహం వద్ద విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ప్రజల అభ్యున్నతిని కాంక్షిస్తూ ఏర్పడిన కూటమికి రాష్ట్ర ప్రజలందరూ మద్దతు నిలవాలని బుద్ధ ప్రసాద్ కోరారు. అవనిగడ్డ నియోజకవర్గంలో గడచిన ఐదేళ్లుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని వైసీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల రైతాంగం పూర్తిగా నష్టపోయిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో తమ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రతి ఎకరాకు సాగునీరు అందించే దిశగా పనిచేస్తామన్నారు. రైతాంగ సంరక్షణ కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారం చేపట్టిన అనంతరం ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా తాను నడుచుకుంటానన్నారు. విభేదాలు పక్కన పెట్టి పార్టీ గెలుపు కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.



బుద్ధప్రసాద్‌కు అభినందనలు తెలుపుతున్న టిడిపి నేతలు

అవనిగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థి బుద్ధప్రసాద్‌కు టిడిపి నాయకులు శుక్రవారం అభినందనలు తెలిపారు. టిడిపి నాయకులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో నాయకులు బుద్ధ ప్రసాద్ స్వగృహానికి వెళ్లి ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి అవనిగడ్డ మండల ప్రధాన కార్యదర్శి కర్ర సుధాకర్, పట్టణ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, నాయకులు నొక్క పిచ్చయ్య, శ్రీనివాసరావు, అడపా వెంకటేశ్వరరావు, దాసి దేవదర్శనం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సత్కారం

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల మండలంలో నవోదయలో అర్హత సాధించి ఆరో తరగతిలో సీటు పొందిన ఇరువురు విద్యార్థులను జై జీవన్ యూత్ ఆధ్వర్యంలో ఘంటసాలలోని దిరిశంవాని పెద్దగూడెంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఘంటసాల గ్రామంలోని క్రిస్టియన్ పేటకు చెందిన కొడాలి నరేష్ - భానుశ్రీ దంపతుల కుమారుడు కొడాలి ఏకాంక్షిత్, తెలుగురావుపాలెం గ్రామానికి చెందిన రాచూరి సతీష్ - సుజాత దంపతుల కుమార్తె రాచూరి మనస్విని సత్కరించి, బహుమతులు, నగదు పురస్కారం అందజేశారు. జై జీవన్ యూత్ సభ్యులతో పాటు పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

నాగాయలంకలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని నాగాయలంకలో వైసీపీ బందరు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శు క్రవారం నాగాయలంక సెంటర్ వద్ద ప్రతి దుకాణం వద్దకు వెళ్లి దుకాణదారులకు కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు.

కృష్ణప్రసాద్ పర్యటన

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు మండలం కంకటావ గ్రామంలో జనసేన, బిజెపి బలపరిచిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీల శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటూ బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ, సూపర్ సిక్స్ మేనిఫెస్టో అంశాలను ప్రజాలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతన స్వామి, కంకటావ సర్పంచ్ మోహన్ రావు, కాసగాని శ్రీనివాసరావు, తలుపుల కృష్ణ, వాకా శ్రీనివాసరావు, శయన సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-బంటుమిల్లి: బంటుమిల్లిలోని అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వైసిపి కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బందరు ఎంపి అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్, శాసనసభ అభ్యర్థి ఉప్పాల రాము, జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక పాల్గొన్నారు.

మూల్యాంకన కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): పదవ తరగతి మూల్యాంకన ప్రక్రియను జిల్లా అబ్జర్వర్ కె శ్రీనివాసులు రెడ్డి శుక్రవారం పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ఈ నెల ఒకటవ తేదీ నుండి ప్రారంభమైన మూల్యాంకన ప్రక్రియ ఎనిమిదో తేదీ తో ముగుస్తుంది. కష్ణా జిల్లాకు సంబంధించి స్థానిక లేడియంప్తిల్, నిర్మల హైస్కూల్ రెండు కేంద్రాలలో మూల్యాంకన ప్రక్రియ జరుగుతుంది.ఈ రెండు కేంద్రాలను పరిశీలించిన అబ్జర్వర్ ప్రక్రియకు తీసుకున్న ఏర్పాట్లపై సంతప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి తాహెరా సుల్తానా ఉన్నారు.

పిలిస్తే పలికే సిపిఎంను గెలిపించండి

పాదయాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

రిక్షా నడుపుతున్న వ్యక్తితో మాట్లాడుతున్న బాబూరావు

ప్రజాశక్తి - అజిత్ సింగ్ నగర్ : సమస్యలపై స్పందిస్తూ, పిలిస్తే పలికే సిపిఎంను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పేర్కొన్నారు. రాజరాజేశ్వరి పేటలో సిపిఎం ఇంటింటికి పాదయాత్రలో సిపిఎంకు ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ మోడీ ప్రభుత్వాన్ని, టిడిపి, జనసేన పార్టీలను వైసీపీని ఓడించాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వానికి పార్లమెంటు స్థానాలు 400 ఇస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని బిజెపి నేతలు బహిరంగంగా ప్రకటిస్తున్నారని అన్నారు. రాజ్యాంగం ప్రమాదంలో పడిందని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే బిజెపి మోడీ ప్రభుత్వం గద్దె దిగాలని దాని కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశాన్ని బిజెపి ప్రభుత్వం నాశనం చేస్తుందని దళితులు మైనార్టీలు క్రిస్టియన్స్ బలహీన వర్గాలపై దాడులు పెరిగిపోయాయని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బాటలో వెనుకబడి ఉందని అన్నారు. ప్రజా సమస్యలపై పిలిస్తే పలికే కమ్యూనిస్టులకు అండగా ఉండాలని ప్రజా సమస్యలు తెలుసుకొని వారి కోసం పోరాడే సిపిఎం నాయకులకు మద్దతు తెలపాలని కోరారు. రాష్ట్ర అంధకారంలో ఉందని అభివృద్ధిపై జగన్మోహన్‌రెడ్డి నోరు మెదపడం లేదని, గత ప్రభుత్వం చేసిన అనేక పొరపాట్ల వల్ల రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. బీజేపీపై పోరాడే కమ్యూనిస్టులు వామపక్షాలు అభ్యుదయవాదులు లౌకిక శక్తులకు ఇవ్వాలని సామాజిక న్యాయం కోసం జరిగే ఉద్యమంలో సిపిఎం బలోపేతం చేయాలని ప్రజలందరూ కమ్యూనిస్టులకు మద్దతు ఇవ్వాలని మీ అమూల్యమైన ఓటు సిపిఎంకు వేసి సెంట్రల్ సిటీ నియోజకవర్గంలో కమ్యూనిస్టులను గెలిపించాలని ప్రజల నుండి సిపిఎంకు మద్దతు పెరుగుతుందని మహిళల నుండి రోజురోజుకు ఆదరణ లభిస్తుందని విజయవాడ నగర అభివృద్ధి చెందాలంటే కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణ రావు, కె.దుర్గారావు రాజరాజేశ్వరి పేట కార్యకర్తలు పాల్గొన్నారు.

వేగ జ్యూయలర్స్‌లో ఉగాది ప్రత్యేక ఆఫర్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని వేగ జ్యూయలర్స్‌లో ఉగాది పండుగ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నట్లు సంస్థ అధినేతలు వనమా నవీన్, వనమా సుధాకర్ తెలిపారు. లబ్బీపేట నందమూరి రోడ్డులోని వేగ జ్యూయలర్స్‌లో ఉగాది ఆఫర్లు బ్రోచర్‌ను ప్రముఖ సినీ నటి డింపుల్ హయాతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ అధినేతలు నవీన్, సుధాకర్ మాట్లాడుతూ ఉగాది సందర్భంగా ప్రవేశపెట్టిన ప్రత్యేక ఆఫర్లు ఏప్రియల్ 30వ తేదీ వరకు అందిస్తున్నామన్నారు. బంగారం కొనుగోలుపై ప్రతి గ్రాముకు రూ.250లు, పాత బంగారం మార్పిడిపైన అదనంగా రూ.50లు తగ్గింపును అందిస్తున్నామన్నారు. డైమండ్ జ్యూయలరీ క్యారట్ ధర రూ.54వేలు అందిస్తున్నామని, పోల్కీ జ్యూయలరీపైన ఎలాంటి తయారీ, తరుగు ఛార్జీలు ఉండవని తెలిపారు. అనంతరం నటి డింపుల్ హయాతి మాట్లాడుతూ ఆధునాతన ఆభరణాలతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పేలా ఎన్నో ఆభరణాలు వేగ జ్యూయలర్స్‌లో ఉన్నాయని, నగర వాసులు ముఖ్యంగా మహిళలు ఉగాది ప్రత్యేక ఆఫర్ల ద్వారా బంగారాన్ని కొనుగోలు చేయాలని అన్నారు.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలోని ముస్లిం సోదరులు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం కొండపల్లి నాగార్జున స్కూల్ ప్రాంగణంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. మైలవరం తెదేపా ఉమ్మడి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) పాల్గొన్నారు. తదుపరి కుటుంబ సమేతంగా కాని, సామూహికంగా మసీదుల్లో కాని ఇఫ్తార్ భోజనం చేస్తారు. దీక్ష విరమించే సమయానికి అక్కడికి చేరుకున్న మైలవరం తెదేపా ఉమ్మడి అభ్యర్థి వసంత వెంకట కృష్ణప్రసాద్ శుక్రవారం నాటి ఉపవాస దీక్షను విరమింప చేశారు. ముస్లిం సోదరులకు పండ్లు తినిపించారు. వారితో కలిసి ఇఫ్తార్ విందును స్వీకరించారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు.

బోర్డర్ చెక్‌పోస్టులు తనిఖీ

చెక్‌పోస్టు తనిఖీ చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - విసన్నపేట : మండలంలో సార్వత్రిక ఎన్నికలు దగ్గరకు వస్తున్నందున బోర్డర్ చెక్‌పోస్టులను తనిఖీ చేస్తున్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం పలుచోట్ల పోలింగ్ కేంద్రాలు, వేమిరెడ్డిపల్లి బోర్డర్ చెక్‌పోస్ట్‌లను ఆకస్మిక తనిఖీ చేశారు. మైలవరం ఎసిపి మురళీమోహన్, తిరువూరు సిఐ అబ్దుల్ నబీ, విస్సన్నపేట ఎస్ఐ జి.రామకృష్ణ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

6న కంటి వ్యాధులపై అవగాహన

డాక్టర్ సమీర నాయక్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : తల్లిదండ్రుల నుండి పిల్లలకు సంక్రమించే జన్యుపరమైన వంశపారంపర్య కంటి వ్యాధులు (హెచ్ఇడి)పై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ఈ నెల 6న ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎల్‌వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కన్సల్టెంట్ వైద్యులు డాక్టర్ సమీర నాయక్ తెలిపారు. నగరంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వంశ పారంపర్యంగా వచ్చే ఈ కంటి వ్యాధులు రెటీనా, కార్నియా, లెన్స్ ఆప్టిక్ నరాల వంటి వివిధ కంటి భాగాలను ప్రభావితం చేస్తాయనీ, ఇది దృష్టి లోపానికి దారి తీస్తుందన్నారు. ఇటువంటి కేసులలో పిల్లలు కార్నియల్ మచ్చలు, పుట్టుకతో కంటిశుక్లం, గ్లాకోమా రెటినిటిస్ పిగ్మెంటోసా వంటి వ్యాధి లక్షణాలుతో పుడతారన్నారు. అలాటి వారిని గుర్తించి ముందస్తుగా చికిత్స అందించాలనీ, నిర్లక్ష్యం చేస్తే వదిలేస్తే, అవి వారి జీవన విధానానికి విఘాతం కలిగించవచ్చు. అంధత్వానికి కూడా దారితీయవచ్చన్నారు. వంశపారంపర్య కంటి వ్యాధులు (హెచ్ఇడి) తీవ్రతను, వృద్ధిని సరిచేయవచ్చన్నారు. కంటి వ్యాధి అంచనా వేసేందుకు వారి కంటి ఆరోగ్యం గురించి జాగ్రత్తలు తీసుకోవడానికి వంశపారంపర్య కంటి వ్యాధులు ఉన్న కుటుంబ సభ్యులకు జన్యుపర సూచనలు అందించవచ్చునీ, తద్వారా భవిష్యత్తులో జరిగే గర్భాల ద్వారా ఈ వ్యాధి వచ్చే ప్రమాదం గురించి తల్లిదండ్రులు అవగాహన పొందే అవకాశం కలుగుతుందనీ తెలిపారు.

దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

మసీదుల్లో ఇమామ్, మౌజన్లకు బట్టల పంపిణీ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ నియోజకవర్గ పరిసర ప్రాంత గ్రామాలలోని మసీదులలోని ఇమామ్, మౌజనులకు మైనార్టీ నాయకులు, కెకె వృద్ధాశ్రమ నిర్వాహకులు షేక్ కరిముల్లా రంజాన్ పండుగ సందర్భంగా బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరిముల్లా మాట్లాడుతూ రంజాన్ మాసం సమాజంలోని భక్తి, భావం, పవిత్రత, సేవా సంప్రదాయం, కట్టుబాట్లకు నిదర్శనం ఇదాయిత్ అంటే ముస్లిం సోదరులు తనతోపాటు పేదవారికి సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, మసీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గద్దె ఉద్యమ ఫలితమే రిటైనింగ్ వాల్ : టిడిపి

వీడియో ఆవిష్కరణలో పాల్గొన్న టిడిపి నేతలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఉద్యమ ఫలితంగానే కృష్ణా రిటైనింగ్ వాల్ నిర్మాణమని, ఈ విషయంపై ఎక్కడైనా ఎప్పుడైనా బహిరంగ చర్చకు తామంతా సిద్ధమని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టాభి, కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ, బొప్పన భవకుమార్ సవాల్ విసిరారు. శుక్రవారం ఉదయం అశోక్ నగర్‌లోని తూర్పు నియోజకవర్గం శాసనసభ్యుని కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రిటైనింగ్ నిర్మాణంపై వాస్తవాలను తెలియజేసే వీడియోను ఆవిష్కరించారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టాభి మాట్లాడుతూ 2014-19 సంవత్సరాల మధ్య చంద్రబాబునాయుడు అనేక అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. గద్దె రామమోహన్ హాయంలో 60 శాతం అంటే రెండున్నర కిలో మీటర్ల గోడ నిర్మాణాన్ని ఒక్క ఇంటిని కూడా తొలగించకుండా నిర్మాణం చేశారని అన్నారు. టీడీపీ హాయంలో పూర్తి చేయగా మిగిలిన కొద్ది భాగం గోడ నిర్మాణాన్ని పూర్తి చేయడానికి వైఎస్సార్సీపీ హాయంలో 150 ఇళ్ళను తొలగించారని చెప్పారు. కృష్ణాజిల్లా మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ వాస్తవాలు ప్రజలకు తెలియజేయడానికి ఈ డాక్యుమెంటరీని విడుదల చేస్తున్నామని అన్నారు. బొప్పన భవకుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పోతంశెట్టి నాగేశ్వరరావు, చెన్నుపాటి గాంధీ, గాదిరెడ్డి అమ్ములు, ముమ్మనేని ప్రసాద్, దేవినేని అపర్ణ, చందు శివరామకృష్ణ, జయకుమార్, వాసా పల్లపురాజు తదితరులు ఉన్నారు.

నందిగామలో జై భీమ్ ప్రచారం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ నియోజకవర్గ ప్రజలారా ఒక్కసారి నందిగామ ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి ప్రతి కుటుంబాన్ని వైద్య పరంగా, విద్య పరంగా, న్యాయపరంగా ఆదుకుంటాను, అండగా ఉంటాను అని తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ, నందిగామ ఎమ్మెల్యే అభ్యర్థి, విజయవాడ పార్లమెంటు ఎంపి అభ్యర్థి జై భీమ్ శ్రీనివాస అన్నారు. నందిగామ పట్టణంలోని పురవీధులు పర్యటిస్తూ ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇస్తే, నందిగామ నియోజకవర్గంలోని ప్రతి కుటుంబంలోని పిల్లలకు నాణ్యమైన విద్యను, నాణ్యమైన వైద్యాన్ని అందిస్తానని న్యాయ సహాయం చేస్తూ అండగా ఉంటానని అన్నారు. వచ్చే అసెంబ్లీ, పార్లమెంటు ఎలక్షన్లో ప్రజలందరూ రబ్బర్ స్టాంప్ గుర్తుపై ఓటు వేసి విజయాన్ని చేకూర్చవలసిన ప్రజలందరిని జై భీమ్ శ్రీనివాస్ కోరారు.

ప్రచారంలో పాల్గొన్న శ్రీనివాస్, తదితరులు

సిద్ధం పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాని, సామినేని, అవినాష్,వెలంపల్లి, తదితరులు

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : ఎన్టీఆర్ జిల్లా వైసిపి అధ్యక్షులు వెల్లంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సెంట్రల్ నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో తామంతా సిద్ధం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని నాని, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమంలో భారత దేశంలో ఏ పార్టీ నాయకుడు సిద్ధం వంటి సభలో నిర్వహించలేదని ప్రజలందరూ జగన్‌వైపే ఉన్నారని అన్నారు. ఏప్రిల్ 12న సిద్ధం సభ నిర్వహించే అవకాశం ఉందని చంద్రబాబు పవన్ మోడీ వచ్చిన చిలకలూరిపేట సభకు జనం రాలేదని మరోసారి జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ సిఎం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి ఎమ్మెల్యే మల్లాది విష్ణు తూర్పు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ వెస్ట్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్, మైలవరం అభ్యర్థి సర్నాల తిరుపతిరావు ఎమ్మెల్సీలు మొండితోక అరుణ్ కుమార్ రోహల్లా వైసిపి, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పున్నూరు గౌతంరెడ్డి, మేయర్ రాయన భాగ్యలక్ష్మి డిప్యూటీ మేయర్ శైలజ రెడ్డి బెల్లం దుర్గ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.